# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 05 జూన్ 2023


## ఎస్పీ బాలుకు ఘన నివాళి

**కడప వైద్యవిభాగం, జూన్ 4, ప్రభాతవార్త:**



ఎస్పీ బాలు ఎంతో గొప్ప గాయకులు ఆయన ఎన్నో సినిమాలకు పాటలు పాడారు. తెదేపా కోసం కదలిరండి తెలుగుదేశం కార్యకర్తలారా అని ఆయన పాడిన పాట కార్యకర్తల్లో ఉత్సాహం నింపి ఉరకలు వేసే విధంగా అద్భుతంగా ఉంటుందని స్వర్గీయ ఎన్టీ రామారావు నటించిన వేటగాడు, అడవిరాముడు, కొండవీటి సింహం, డ్రైవర్ రాముడు ఇలా ఎన్నో చిత్రాలకు ఎస్పీ బాలు ఎన్నో పాటు పాడిన తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేరని ముఖ్య అతిథిగా హాజరైన కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ కరీముల్లా, 28వ డివిజన్ ఇన్‌ఛార్జి గాజులపల్లి రాఘవ, నందమూరి అభిమానులు, సీనియర్ టీడీపీ అభిమాని బాలయ్య, షబ్బీర్, అమర్, నూర్ పాల్గొన్నారు.

## వైభవంగా భీమేశ్వరస్వామి తిరునాళ్ల

**పెండ్లిమర్రి, జూన్ 4, ప్రభాతవార్త:**



మండలంలోని ఏర్లపాడు గ్రామం సమీపంలో వెలసిన భీమేశ్వరస్వామి ఆలయంలో వైభ వంగా తిరునాళ్ల జరిగింది. ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలి వచ్చి స్వామి వారికి పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలో ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆలయ ప్రాంగణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. చెక్క భజన బృందం భక్తులను ఆకట్టుకుంది. ప్రజలకు భారీగా అన్నదానం ఏర్పాటు చేశారు.

## మదనపల్లె టమోటా మార్కెట్‌కు జగన్ సర్కార్ షాక్

### 165 కోట్లతో 'ప్యాపిలి' టమోటా ప్రాసెసింగ్ యూనిట్





**రాజంపేట అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త**

దేశంలోనే ప్రసిద్ధి చెందిన మదనపల్లె టమోటా మార్కెట్‌పై జగన్ సర్కార్ వివక్షత చూపింది. టమోటా మార్కెట్‌కు షాకిచ్చింది. వేల కోట్ల వ్యాపారం జరిగే మదనపల్లె టమోటా వ్యాపారుల ఆశలు అడియాశలు అయ్యాయి. రైతులకు ఒకవిధంగా ఈ 'వార్త' షాక్ లాంటిదే. ఎందుకంటే తరాలు మారినా పాలకులు మారినా టమోటా రైతుల చిరకాలవాంచపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నీళ్ల పోసినట్లే. ఎందుకంటే పంట పండించేచోట పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించారు. దశాబ్దాల డిమాండ్ అటకెక్కింది. స్థానిక అధికారపార్టీ నేతలకు తెలిసి జరిగిందో... అధికారపక్షంలో ఆధిపత్య రాజకీయాలకు అభివృద్ధి బలైపోయిందో తేలాల్సి ఉంది.

యేడాదికి 1000 కోట్లు వ్యాపారం జరిగే మదనపల్లె ప్రాంత టమోట మార్కెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోంది. సుమారు లక్ష ఎకరాల్లో సాగు చేస్తున్న ప్రాంతంలో కాదని మరో జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం వెనుక పాలకుల అంతర్యమేమిటి. పంట మార్కెట్‌కు వచ్చే చోట కాకుండా ఇతర ప్రాంతాల్లో అందులోను యేడాదిలో రెండు, మూడు నెలలు మాత్రమే వ్యాపారం జరిగేచోట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం వెనుక మతలబు ఏమిటి? టమోటా రైతులను ఆదుకునేందుకు ఎందుకు వెనుకంజ వేస్తోంది. గిట్టుబాటు ధర కల్పించలేమనే అపనమ్మకమా? లేక పెద్దఎత్తున మార్కెట్‌కు వచ్చే టమోటాను కొనుగోలు చేయడం కష్టసాధ్యమవుతుందని భావించారో అంతుబట్టడంలేదు. మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో సుమారు లక్ష ఎకరాల్లో టమోటా పంటను రైతులు సాగు చేస్తారు. దేశంలోనే మదనపల్లె ప్రాంతం అతిపెద్ద టమోమ మార్కెట్. ప్రతిరోజు కనీసం 500 టన్నుల టమోటా మదనపల్లె మార్కెట్‌కు వస్తోంది. సీజన్‌లో 1500 నుంచి 2 వేల టన్నులు మార్కెట్‌కు టమోటాలు వస్తాయి. అతి తక్కువ అనుకున్నా మదనపల్లె టమోటా మార్కెట్‌కు కనీసం 300 కోట్ల టర్నోవర్ కాగా 3 నియోజకవర్గాలు కలిపి 1000 కోట్ల వ్యాపారం జరుగుతుంది. అయితే అంతేగాకుండా మదనపల్లెలో భారీగా గోడౌన్‌లు కూడా ఉన్నాయి. పౌరసరఫరాలశాఖ అద్దెకు ఇచ్చారు. టమోటాలు కళ్లముందరే ఉన్నాయి. అయితే మదనపల్లెలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది. కర్నూల్ జిల్లా డోన్, పత్తికొండ, ప్యాపిలి టమోటా మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని 165 కోట్ల వ్యయంతో టమోటా ప్రాసెసింగ్‌ను ప్యాపిలిలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం ఈసుకుంది. ప్యాపిలిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడంలో తప్పు లేదు కాని, దేశంలో అతిపెద్ద టమోటా మార్కెట్ మదనపల్లెలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయకపోవడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. సీజన్‌లో రైతులు గిట్టుబాటు ధర లేక టమోటాలు టన్నులకొద్దీ రోడ్లపై పారవేసే ఘటనలు కోకొల్లలు చూశాం. కిలో టమోటా రూపాయి అమ్మిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. టమోటాకు గిట్టుబాటు ధర లేక మార్కట్‌కు తరలించిన తర్వాత కొనే దిక్కులేక టమోటా రైతులు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మదనపల్లె ప్రాంతం టమోటా పంట సాగుకు ఎంతో అనుకూలం. ఇలాంటి ప్రాంతంలో ప్రాసెసింగ్ ఏర్పాటు చేయకపోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. కర్నూలు జిల్లాలో అటు టమోటా ఇటు చిరుదాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే చిరుదాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ టెండర్లు పూర్తయి స్థానిక వైకాపా నేత ఒకరు టెండర్లను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఒకే జిల్లాకు 2 ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేయడం చూస్తే మదనపల్లెకు జగన్ హయాంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ దాదాపు హుళక్కేనని తెలుస్తోంది. కర్నూలు జిల్లా ప్యాపిలికి టమోటా ప్రాసెసింగ్ యూనిట్ తరలించిన నేపథ్యంలో మదనపల్లె టమోటా వ్యాపార వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సిందే.

## జగన్ రెడ్డి పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోంది

### తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్





**ఖాజీపేట, జూన్ 4 ప్రభాతవార్త :**

యువగళం పాదయాత్ర 116వ రోజు కడప జిల్లా భూమాయపల్లి విడిది కేంద్రం వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన నడిపిస్తున్నారని విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మానవతా వాదంతో మూడువేల రూపాయలు పింఛను పెంచారన్నారు. రాయితీ రుణాలు ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక నిబంధనలు పెట్టి పింఛన్లు తొలగించిందని నారా లోకేష్ విమర్శించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక వికలాంగులకు అన్ని విధాలా అన్యాయం చేసిందన్నారు. తేదేపా ప్రభుత్వం వచ్చాక వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారు. మన తేదేపా ప్రభుత్వంలో చేసిన సంక్షేమం కన్నా మెరుగైన సౌకర్యాలు, సంక్షేమం, రాజకీయ అవకాశాలు కల్పిసామని హామీ ఇచ్చారు. క్యాంప్ సైట్ వద్ద బలిజ సామాజిక వర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్ ఈ సందర్భంగా వైసిపి పాలనలో కాపు కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం రావడంలేదని కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించలేదని స్వయం ఉపాధికి జగన్ ప్రభుత్వంలో ఎటువంటి సహాయం అందడం లేదని బలిజలను బీసీల్లో చేర్చాలని అప్పుడే మాకు న్యాయం జరుగుతుందని మైదుకూరు నియోజకవర్గం బలిజ సామాజిక వర్గం ప్రతినిధులు లోకేష్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాయలసీమలో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడానికి తెలుగుదేశం ఎంతో కృషి చేసింది. బలిజలు జగన్ చేతిలో బాధితులుగా మారారు. రాయలసీమలో జలిజలను జగన్ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదని గతంలో కాపులకు అమలు చేసిన రిజర్వేషన్‌కి మేము కట్టుబడి ఉన్నామని పేదరికం మతం ప్రాంతం ఉండదని నారా లోకేష్ పేర్కొన్నారు. లోకేష్‌ను కలిసిన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులు వైసిపి ప్రభుత్వం వచ్చిన అనంతరం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని లోకేష్‌కు విన్నవించి వినతి పత్రం అందజేశారు. పాదయాత్ర సందర్భంగా పత్తూరు గ్రామస్తులు కలిసి లోకేష్‌కు వారికున్న సమస్యలను వివరించారు. పత్తూరులో సరైన రోడ్లు, మురికినీటి కాలువలు, స్మశానంగాని లేవని లోకేష్‌కు వివన్నవించారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులరెడ్డి, మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మహేష్ యాదవ్, హరిప్రసాద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## రాయచోటి పట్టణ సమస్యల పరిష్కారానికి మోక్షం ఎప్పుడో?



**రాయచోటి జూన్ 4, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని, పాలకుల మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదు. నిధుల వరద పారిస్తామని చేసిన వాగ్దానాలు నెరవేరడం లేదు. క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పరిష్కారం చూపేందుకు నేతలు అధికారులు ముందుకు రావడం లేదు రాయచోటి మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో నిర్మించిన మురుగు కాలవలే చాలావరకు నేటికీ కొనసాగుతున్నాయి. వీటికి ఏళ్ల తరబడి మరమ్మతులు లేకపోవడంతో కాలువల రక్షణ గోడలు దెబ్బ తినడంతో మురుగంత రహదారులపైనే పారుతుంది. ఫలితంగా 1.10 లక్షల జనాభా గల పట్టణంలో మురుగు సమస్య ప్రజలను పట్టిపీడిస్తోంది. కే రామాపురం ప్రధాన రహదారి నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లే దారి మూడు వైపుల నుంచి మురుగు కాలవలు వచ్చి ఒకే కల్వర్టులో నీరు బయటకు వెళ్లాల్సి ఉంది ఇటీవల కల్వర్టు పూర్తిగా దెబ్బ తినడంతో నీరు ఎటు వెళ్లేందుకు అవకాశం లేక కాలువ దిగువన ఖాళీ ప్రదేశంలో మురుగు నీరు నిలిచిపోయింది మురుగు పేరుకుపోయి దోమల బెడదతో రోగాల పాలవు తున్నామని స్థానికులు అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడం గమనార్హం. ఇళ్ల నుంచి వచ్చే నీరు మురుగు కాలువల ద్వారా బయటకు పోయే పరిస్థితి లేదు సుమారు 15 ఏళ్ల కిందట నిర్మించిన మురుగు కాలవల సామర్థ్యం తక్కువ కావడంతో ఇళ్ళ నుంచి వెలబడే నీరు దిగుకు వెళ్లడం లేదు. ఇరుకు కల్వర్టులో తరసు చెత్తాచెదారం పేరుకు పోతుంది కొత్తపేట కొత్తపల్లె కేరామా పురం ఎన్జీవో కాలనీ బోస్ నగర్ ఎస్ఎన్ కాలనీ ఎగువ ప్రాంతాల నుంచి పల్లపు ప్రదేశాలకు వెళ్లే కాలువలపై కల్వర్టులు నిర్మించారు (మిగతా IIవ పేజీలో)

## పూచీ పడినందుకు.. చితకబాది హత్య

- ఆపై మృతదేహాన్ని కాల్చేశారు
- 24 గంటల వ్యవధిలోనే హత్య కేసు ఏడుగురు నిందితులు అరెస్ట్
- విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్




**కడప క్రైం, జూన్ 4, ప్రభాతవార్త:**

తన స్నేహితుడు డబ్బు అప్పు విషయంలో తాను పూచీ పడినందుకు నిందితుల చేతిలో చావు దెబ్బలు తిని తన నిండు ప్రాణాలను కోల్పోయాడు. హత్య కేసుగా నమోదైన 24 గంటల వ్యవధిలోనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు. ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ సంఘటనపై ఆదివారం కడపలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ వివరాలను వెల్లడించారు. కడప నగరం ఊటుకూరుకు చెందిన పాలెంపల్లె శ్రీకాంత్‌రెడ్డి అక్కాయపల్లిలో నివాసం ఉంటున్నాడు. శ్రీకాంత్‌రెడ్డి స్నేహితుడు సత్యనారాయణ అలియాస్ సత్య ఈ కేసులో ప్రధాన నిందితులైన కడప నగరం శంకరాపురానికి చెందిన అండ్లూరు చైతన్య కుమార్‌రెడ్డి చిన్నచౌకు ముత్తరాసుపల్లికి చెందిన అవ్వారు లీల అలియాస్ శ్రీలీల వద్ద ఒక్కొక్కరి వద్ద రూ.10లక్షలు అప్పుగా తీసుకున్నాడు. తమ అప్పు తీర్చమని పై ఇద్దరు సత్యనారాయణను పెద్దమనుషుల సమక్షంలో అడిగారు. ఆ సమయంలో సత్యనారాయణ స్నేహితుడైన శ్రీకాంత్‌రెడ్డి (మిగతా IIవ పేజీలో)

## కోసువారిపల్లిలో యువకుడి దారుణ హత్య



**తంబళ్లపల్లె, జూన్ 4, ప్రభాతవార్త:**

మద్యం మత్తులో గొడవ పడి ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన మండలంలోని కోసువారిపల్లి పంచాయతీలో వెలుగు చూసింది. ఇన్‌ఛార్జి సీఐ శివాంజనేయులు వివరాల మేరకు తంబళ్లపల్లి మండలం కోసువారిపల్లి పంచాయతీ ఎర్రివారిపల్లెకు చెందిన రెడ్డప్పరెడ్డి కుమారుడు ఎర్రంరెడ్డి(30) శనివారం సాయంత్రం అదే పంచాయతీకి చెందిన గుమ్మడికాయల వారిపల్లికి చెందిన మధుకర్‌రెడ్డి(35)లు కలిసి రెడ్డివారిపల్లి వద్ద బయ్యమ్మ చెరువు వద్ద చేపలు వేటకోసం వచ్చి అనంతరం రెడ్డివారిపల్లి నుంచి అనిగానపల్లి సమీపంలోని పొలాల్లో మద్యం సేవించడానికి వెళ్లారు. రాత్రి 11 గంటల సమయంలో అక్కడ అతిగా మద్యం సేవించిన అనంతరం వారిరువురు మద్య డబ్బుల విషయమై గొడవ జరిగింది. ఈ గర్షణలో మధుకర్‌రెడ్డి ఎర్రంరెడ్డిపై రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అదే సమయంలో అనిగానిపల్లెకు చెందిన ంరైతులు మదనపల్లి కోసువారిపల్లి రహదారిలో పట్టుపురుగుల మట్టి కోసం వేచి ఉండగా అరుపులు విని యాక్సిడెంట్ జరిగిందేమో అని వారు టార్చ్‌లైట్‌తో పొలాల్లో వెతక సాగారు. వీరి రాకను గమనించిన మధుకర్‌రెడ్డి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఎర్రంరెడ్డి హుటాహుటిన చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఎర్రంరెడ్డిని తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఎర్రంరెడ్డి మృతి చెందాడు. ఈ విషయమై తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి సీఐ శివాంజనేయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎర్రంరెడ్డి కుటుంబం గత కొంత కాలం క్రితం జీవనోపాధి కోసం బెంగళూరు వెళ్లారు. అక్కడ ఎర్రంరెడ్డి ఓ పెట్రోలు బంకులో పనిచేసేవాడు. గత శివ రాత్రి మాసంలో తల్లిదండ్రులకు స్వగ్రామం కోసువారిపల్లికి వెళ్లి వస్తానని చెప్పి వచ్చాడు. అప్పటి నుంచి ఇక్కడే ఉండిపోయాడు. ఈ కోవలో శనివారం ఎర్రంరెడ్డి హత్యగావించడంతో విషయం తెలుసుకుని హుటాహుటిన బెంగళూరు నుంచి తల్లిదండ్రులు రెడ్డప్పరెడ్డి, రాధమ్మలు స్వగ్రామం వచ్చి బబెంగళూరు జీవనోపాధి వదిలి ఇక్కడికి వచ్చి ఒక్కగానొక్క కుమారుడు కడతేరిపోయాడని ఇక మాకు దిక్కు ఎవరని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎర్రంరెడ్డి మృతితో కోసువారిపల్లి పంచాయతీలో విషాధచాయలు అలుముకున్నాయి.

### 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు

## రూ.1500 వారి ఖాతాల్లో జమ చేస్తాం

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు
- మహాశక్తి కార్యక్రమంతో మహిళలకు పెద్దపీఠ
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు



**పీలేరు, జూన్ 4 ప్రభాతవార్త:**

రాజమహేంద్రవరం మహానాడు వేదికగా తెదేపా ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు మొదటి మేనిఫెస్టోలో మహిళకు పెద్దపీఠ వేసి కీలక ప్రకటన సందర్భంగా పీలేరు పట్టణంలో తెదేపా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం సమీపంలో నిర్వహించిన మహానాడు వేదికగా తెదేపా అధినేత నారాచంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం పూరించారన్నారు. 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున వారి ఖాతాలో జమ చేస్తాం, మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం తెస్తామని వెల్లడించారని, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. ఇంటిలోఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిం డర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నా రు. తెదేపా యువ నేత నారా లోకేష్ పాద యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అడుగడుగునా పోలీసుల్నీ అడ్డం పెట్టుకుని అడ్డుకుంటున్నా రని మీరు ఎన్ని అడ్డంకులు సష్టించినా యువగళం పాదయాత్ర ఆగదని నాలుగు వేలకిలో మీటర్లు నాలుగు వందల రోజులు కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం లేనివాళ్లుగా చూడటమే నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని అందుకే యువత రైతులు మహిళలు బీసీలకు మొదటి మేనిఫెస్టోలోనే పెద్దపీఠ వేశారన్నారు.

## మామిడికాయ రైతులను ముంచుతున్న దళారులు

- గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నలు
- ప్రభుత్వమే గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి



**ఓబులవారిపల్లె, జూన్ 4, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలా ల్లోని మామిడి కాయలు, ఉద్యానవన పంటలకు అనుకూలమైన ప్రదేశం. అయితే ఈ ప్రాంతంలో అరటి, బొప్పాయి, మామిడి, ఉద్యాన పంటలు దోసకాయ, కర్బూజ, మొక్కజొన్న పంటలు అంతర్ పంటలు అధికంగా పండిస్తారు. ఈ నేపథ్యంలో కొంత మంది రైతులు ఆరు గాలం కష్టపడి లక్షలకు లక్షలు అప్పులు చేసి పంటలు పండిస్తే దళారులు దగా చేస్తూ వ్యాపారులతో మోసాలకు పాల్ప డుతూ రైతులకు గిట్టుబాటు ధర లేకుండా (మిగతా IIవ పేజీలో)

## అనారోగ్యులే ఆ అధికారికి ఆహారం

### హెల్త్ కార్డులు ఆయనకు వెల్త్

### ఇది ఏపిఎండిసిలో ఏళ్ల తరబడి జరుగుతున్న అధికారి అవినీతి తంతు

**రాజంపేట జూన్ 4, ప్రభాతవార్త**



అనారోగ్యలే ఆయనకు ఆహారం.. ఆరోగ్య కార్డులే ఆయనకు సంపద అంటే, అఘొరలు అనుకోనేరు. అలాఅనుకుంటే పప్పులో కాలేసినట్లే. అఘొరలు మను షులను, శవాలను పీకు తిని ఆకలిని తీర్స్ కొని ఆహారం గా పొందుతారని విన్నాం. అయితే పాపం ఈ అధికారి ఆలా మనిషిని తినడు, ఎవరికైనా అనారోగ్యం అంటే చచ్చిన శవాలున్న చోటుకు కుక్కలు, నక్కలు, కాకులు, గద్దలు ఎలా వాళుతాయో అదే విధంగా ఈయన ఆమనిషి వద్దకు చేరి పోతాడు. అయితే ఆయనను ఆదుకొనేందుకో, ఆరో గ్యం బాగుచేయ్యించేందుకో కాదు. వీళ్ళు ఎక్కడ తనకు తెలియకుండా వేరే ఆసుపత్రులకు వెళతారో, తనకు తెలిసిన ఆసుపత్రికి వెళ్లకపోతే నా కమీషన్ పోతుందోనని అక్కడ వాలి పోతాడు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని ఆయనకు కమీషన్ వచ్చే ఆసుపత్రికి తీసుకెళతాడు. అక్కడ ఐదు వేలో, పదివేలో బిల్లు అయితే లక్షో, యాభై వేలో బిల్లు పెట్టించి, డాక్టర్‌కు కొంత కమీషన్ ఇచ్చి మిగిలింది. గుక్కేస్తాడు. వారు వ్యతిరేకించి వేరే ఆసుపత్రులకు వెళితే వీరికి ఇన్సూరెన్స్ కార్డు చెల్లదు అయిన ఖర్చు అప్పులు చేసి చేతి నుంచి పెట్టుకోవాల్సిందే, ఇలా ఎక్కడ జరుగుతుందని డోలాయ మానంలో పడ్డారా...!ఇది ఎక్కడో కాదు. అడుగడుగునా అవినీతిని ఎదుర్కొంటూ, ఆరోజు, ఈ రోజు అనికాకుండా విజిలెన్స్ ఎంక్వారైలు జరుగుతున్న సముద్రం లాంటి సంపద కల్గిన, ఎ.పి. ఎం.డి.సి. సంస్థలో జరుగుతున్న. లాబర్ సెక్షన్‌లోని ఓ అధి కారి ఆధాయాల అవినీతి తీరిది.ఈయన అనారోగ్యంతో వున్నవారిపట్ల ఇలా సంపాదిస్తే, ఆరోగ్యంగా ఉన్న వారిని మీ హెల్త్ కార్డు ఈ సంవత్సరానికి టైం అయిపోతుంది. అనవసరంగా రెండు, మూడు లక్షలు కోల్పోతారు. మీ కార్డు పైన మీకు రావాల్సిన లక్షలు మొత్తం తీసిస్తాను. దీనికి గాను డాక్టర్ దగ్గర బోగస్ మెడికల్ బిల్లులు పెట్టి సొమ్ము తెస్తాను. ఇందులో డాక్టర్ పర్సెంటేజ్ పోను మిగిలిన మొత్తంలో మీకు ముప్పై శాతం, నాకు డెబ్బై శాతం అనడంతో, ఉచితంగా వచ్చేది ఎంతైనా పర్వాలేదు అని టైం ముగుస్తున్న వారు ఆయన వద్ద పడిగాపులు కాచి బంగపడుతుంటారని తెలుస్తుంది. ఏపిఎండి.సి సంస్థలో సుమారు 1200 నుంచి 1500ల వరకు హెల్త్ కార్డులున్నట్లు తెలుస్తుంది. వీటిలో సగం దేశంలోని పలుచోట్ల ఉంటే 700లకు పైగా మంగంపేట బైరైటీస్ ప్రాజెక్టులో ఉన్నాయి. ప్రతి ఏటా టైం ముగిసే సమయానికి ఇక్కడ పనిచేసే లేబర్ శాఖలోని అధికారి అన్ని హెల్త్ కార్డుల పైన ఇన్సూరెన్స్ తెప్పించి ప్రతి ఏటా లక్షలు సంపాధించి, ఆయన సంపాదన బినామి పేర్లతో కోట్లలోకి వెళ్లిందన్న చర్చలు సంస్థలో లేకపోలేదు. దీంతో సంస్థకు ప్రతి ఏటా కోట్లలోనే ఆదాయానికి గండి పడుతున్నట్లు తెలుస్తుంది ఈయనకు ఇదేకాకుండా సంస్థలో క్లీనింగ్ పినాయిల్ మొదులుకొని, వాటర్ ప్లాంట్ల, రిపేర్లు, అందులో వేసే రసాయనాలు, ఆసుపత్రిలో ప్రధమ చికిత్స మందులు కొనుగోలు ఈయన ద్వారానే జరుగుతాయి. వీట న్నింటిలోనూ ప్రతిసారి వేలు, లక్షలు దండు కుంటున్నట్లే తెలుస్తుంది. ఇటీవల ప్రస్తుతం ఉన్న సి. పి.ఓ సుదర్శన్ రెడ్డి ఈయన బాగోతం అనుమానం వచ్చి వాటర్ ప్లాంట్లకు అవసరం అయ్యే రసాయనాలను కొను గోలు చేశారు. వాటి ఖరీదు కేవలం 16,438లు అయ్యింది. అయితే ఇంత కాలం లేబర్ శాఖ అధికారి తెచ్చే బిల్లు 49, 899లుగా ఉంది. ఇలా చిన్న దాంట్లోనే సుమారు 34000 వేలు కాజేశారంటే, కొన్ని ఏళ్లుగా ఫ్రీగా వచ్చే ఫినాయల్ మొదులుకొని పెద్ద, ధరలు కల్గిన వస్తువులు మందులు కొనుగోళ్ల పైన ఆయన చేసిన మోసపూరిత సంపాదన ఎంత సంస్థకు ఈయన వలన కల్గిన నష్టం ఎంత అనేది ఇటీవల సిపిఓ. పసిగట్టి బయట పెట్టిన వైనమే ఈయన అవినీతికి నిదర్శనం.

## యువగళంలో తెదేపా నాయకులు



కడప వైద్యవిభాగం, జూన్ 4, ప్రభాతవార్త: మైదుకూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో తెదేపా జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్‌ను పుట్టా సుధాకర్ యాదవ్ తో పాటు టీడీపీ సాధికార సమితి అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, లోకేష్‌లకు దళితులు అంటే చిన్న చూపు



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆయన కుమారుడు నారా లోకేష్ కు దళితులు అంటే ఎందుకంత చిన్న చూపని జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్ ప్రశ్నించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో మాలా మాదిగలను తన సామాజిక వర్గంతో ఊచకోత కోపిచ్చినటువంటి చంద్రబాబు నాయుడు దళితులను దళిత క్రైస్తవులను ఓటు బ్యాంకుకు మాత్రమే చూస్తున్నారని వాపోయారు. నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ప్రొద్దుటూరులో హిందూ దేవాలయాల ను, ముస్లిం దర్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేపించుకున్నాడని, ఎక్క డా కూడా దళితులతో కానీ దళిత క్రైస్తవులతో కానీ సమావేశం ఏర్పాటు చేయ లేదని, ప్రొద్దుటూరు పట్టణంలో అనేక చర్చిలు ఉన్నాయని, ఏ చర్చిలో కూడా తెలుగుదేశం నాయకులు గానీ నారా లోకేష్ కానీ చర్చిలో ప్రార్థనలు చేపించు కోలేదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఎస్సీ కులంలో ఎవరైనా పుడ తారా అన్నాడని, మాలా మాదిగల్ని అంటరానితనముగా చూసి పశ్చిమగోదా వరి జిల్లాలో గరగపర్రులో ఊరు బహిష్కరణ చేసి అక్కడ రెండు ప్రాణాలకు బలి తీసుకున్నారని, రాపూర్ లో ఆగిరిపల్లి లో దేవరపల్లి కర్నూలు జంట హత్యలు ప్రతి జిల్లాలో కూడా చంద్రబాబు నాయుడు సామాజిక వర్గంతో అనేక హత్యలు చేయించాడని, దళితులను, శ్రీకాకుళం జిల్లాలో పోడు భూ ముల విషయంలో బాక్సైట్ తవ్వకాలను తవ్వాలని ఆదివాసులను ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నది చంద్రబాబు నాయుడు అని వివరించారు. నారా లోకేష్, చంద్రబాబుకు మాల,మాదిగల ఓట్లు దళిత క్రైస్తవులు ఓట్లు ఏ ఒక్క రు కూడా వేయరని, చంద్రబాబు అధికారం రాగానే దళితులను చంపడమే ఆయన నైజమని, మాల, మాదిగలు గాని గిరిజనులు గాని దళిత క్రైస్తవులు గాని తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయరని, మాల మాదిగ జాతులను ఇంత క్షోభ పెట్టిన తెలుగుదేశం పార్టీని సమాధి చేస్తామని తెలిపారు. నారా లోకేష్ కడప జిల్లాలో పాదయాత్ర చేస్తూ ఎమ్మెల్యేల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

## ఆచార్య కేతుకు ఘననివాళి



వైవీయూ, జూన్ 4 ప్రభాతవార్త : పీడితుల పక్షాన తన కలాన్ని ఝుళి పించిన మానవతావాది, అభ్యుదయ భా వాలతో సాహిత్యాన్ని సామాజిక శాస్త్రాల తో అధ్యయనం చేసిన గొప్ప కథారచయి త, విమర్శకుడు ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి అని అభ్యుదయ రచయితల సం ఘం (అరసం) కడపజిల్లా శాఖ అధ్యక్షులు ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి అ న్నారు. ప్రసిద్ధ కథారచయిత ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి సంస్మరణ సభను అరసం కడపజిల్లా శాఖ, వైవియూ సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సం యుక్తంగా ఆదివారం ఉదయం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించా యి. తొలుత వక్తలు, సాహితీవేత్తలు కేతు విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరసం కడప జిల్లా శాఖ అధ్యక్షులు ఆచార్య ఈశ్వర రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి తన చుట్టూ ఉన్న సమస్యలను, పుట్టి పెరిగిన ప్రాంత జీవితాన్ని కథలుగా మలచిన విశిష్ట రచయితని కీర్తించారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు గంగా సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు డా. ఎస్. రాజగోపాల రెడ్డి, డా. తక్కోలు మాచిరెడ్డి, హజరతయ్య, కుమారస్వామి రెడ్డి, డా. వెల్లాల వేంకటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నాను.

## రాయచోటి పట్టణ సమస్యల....

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఎన్ కాలనీ నుంచి నీళ్ల ట్యాంకు దిగువనున్న కల్వర్టు తరచూ మురుగుతో నిండిపోతుండడం సమస్య గా మారింది. కొత్తపేటలోని ప్రధాన కాలువకు అనుసంధానంగా ఉన్న పిల్ల కాలువలు కలిసే ప్రదేశాలలో ఏర్పాటు చేసిన కల్వర్టులు ఇరుకుగా మారాయి. పాత బస్టాండ్ సమీపంలోని గాలివీడు రోడ్ లోని కల్వర్టు తరచూ మూసుకు పోతుంది కె రామాపురం రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లే రహదారిలో మురుగు కాలవపై ఉన్న కల్వర్టు ఎన్జీవో కాలనీ నుంచి కే రామపురం వెళ్లే రహదారిలో కల్వర్టులు మట్టితో నిండిపోయాయి.

**మ్యాన్‌హోల్ నిర్వహణ అధ్వాన్నం :** ప్రధాన రహదారులపై వెళ్లే మురుగు కాలువ దారి మళ్లింపు ప్రదేశాలలో ఎక్కువగా మ్యాన్ హోల్ ఏర్పాటు చేశారు వీటిని శుభ్రం చేయకపోవడంతో ఎగువ నుంచి వచ్చే చెత్తా చెదారంతో మురు గుంత రహదారిపై చేరుతుంది. కొత్త పేటలో కాలువ పూర్తి గా పూడి పోయింది తానా, నేతాజీ కూడలి, మ్యాన్ హోల్స్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గతంలో తొలగించి నేరుగా కాలువకే అనుసంధానం చేశారు. కే రామాపురం కొత్తపల్లి మసీదు వీధుల్లోని మ్యాన్ హోల్స్ నిర్వహణపై ఉన్న తాధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో నిత్యం సమస్యలు తలెత్తు తున్నాయని పురవాసులు పేర్కొంటున్నారు.

**15సంవత్సరాలుగా పూర్తికాని రింగ్‌రోడ్డు నిర్మాణం**

జిల్లా కేంద్రమైన రాయచోటిలో ట్రాఫిక్ సమస్యను గుర్తించిన అధికారులు 15 ఏళ్ల కిందట రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు అప్పట్లో నేతల ఒత్తిడితో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం 39 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. పట్టణ పరిధిలోని ఎటు వెళ్లిన ఐదు కిలోమీటర్ల మేర దూరం ఉండే విధంగా రహదారి నిర్మాణానికి భూసేకరణ చేసి రైతులకు కొంత పరిహారం చెల్లించడంతో పనులు చేపట్టారు. పూర్తయ్యే దశలో కొందరు రైతులు ఇచ్చిన పరిహారం తమకు న్యాయబద్ధంగా లేదని కోర్టును ఆశ్ర యించారు. దీంతో వారికి సంబంధించిన స్థలాలను వదిలిపెట్టి మిగిలిన పనులు పూర్తి చేశారు విశాలమైన నాలుగు వరుసల రహదారి ఏర్పాటు అయింది పెండింగ్లో ఉన్న పనులపై అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గానీ అధికార యంత్రాంగం గాని దృష్టి సారించకపోవడంతో నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తుంది.

## పూచీ పడినందుకు చితకబాది హత్య

(మొదటి పేజీ తరువాయి)

తాను పూచీ పడ్డాడు. తరువాత తన స్నేహితుడైన సత్యనారాయణను అప్ప గించడం కానీ, తాను పూచీ పడిన తరువాత పలుకకపోవడంతో మే 31న నింది తులు మూడవ నిందితురాలైన కడప నాగరాజుపేటకు చెందిన టిఫిన్ సెంటర్‌ను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న సత్యనారాయణ అక్క మద్దాల చాముండేశ్వరి ఇంటి వద్దకు శ్రీకాంత్‌రెడ్డిని పిలిపించారు. అక్కడ నిర్బంధించి మిగిలిన నింది తుల సహకారంతో కొట్టారు. డబ్బులను కడితేనే వదిలిపెడతామని అతన్ని మర లా ముత్తరాసుపల్లిలోని లీల అలియాస్ శ్రీలీల ఇంటికి తీసుకెళ్లారు. మృతున్ని పదే పదే కర్రలతో, బ్యాట్‌లతో కొట్టారు. కాళ్లతో తన్నారు. మృతుడు పాలెంపల్లి శ్రీకాంత్‌రెడ్డి స్పృహ కోల్పోయి అక్కడికక్కడే మృతి చెందాడు. తరు వాత ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని కాల్చి మాయం చేయాలని నిర్ణయించు కున్నారు. వెంటనే డ్రైవర్ లేకుండా సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటామని కారును బాడుగకు తీసుకున్నారు. తరువాత ఒరెండు క్యాన్లలలో పెట్రోలు తీసు కున్నారు. శవాన్ని కారులో ఎక్కించుకొని నిందితులు చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటి పల్లె సమీపంలో మూలవంకలో కంప చెట్లలో వేసి పెట్రోలు పోసి తగలబెట్టారు. తరువాత మరుసటి రోజున పశువుల కాపరులు సమాచారంతో మొదట గుర్తు తెలియని మృతదేహంగా భావించి పోలీసులు కేసు నమోదు చేశారు. తరువాత శ్రీకాంత్‌రెడ్డి తల్లిదండ్రులు, బంధువులు రెండు రోజులుగా కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత సి.కె.దిన్నె పరిధిలో లభ్యమైన మృత దేహాన్ని శ్రీకాంత్‌రెడ్డిదిగా గుర్తించారు. దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి నింది తులను హత్య కేసు నమోదైన 24 గంటల్లోనే కనుగొన్నారు. ఈనెల 3వ తేదీ మధ్యా హ్నం ఏడుగురు నిందితులను ఊటుకూరు సర్కిల్ రిమ్స్ ఔటర్ రింగ్‌రోడ్డు లోని పెద్దముసల్‌రెడ్డిపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన మైదుకూరు మీడియా ప్రతినిధులు

మైదుకూరు జూన్ 4, ప్రభాతవార్త



మైదుకూరు నియోజకవర్గంలో జరు గుతున్న యువగళం పాదయాత్రలో మైదు కూరు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియా ప్రతినిధులు ఆదివారం ని యోజకవర్గం అధ్యక్షులు కొరెడ్ల కృష్ణ ఆధ్వ ర్యంలో టిడిపి యువనేత నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం జర్నలిస్టులు పడుతున్న ఇబ్బంది లను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గుర్తింపు పొందిన జర్నలిస్ట్ లకు 5సెంట్ల స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని మీడియా ప్రతినిధులు కోరారు.

## ఎస్.ఐను సన్మానించిన వైసిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు మోడెం నాగభూషణం



వీరబల్లి, జూన్ 4 ప్రభాతవార్త : ఇటీవల నూతనంగా పదవి బా ధ్యతలు చేపట్టిన మండల ఎస్ ఐ చంద్రమోహన్‌ను ఆదివారం అన్న మయ్య జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్య క్షుడు మోడెం నాగభూషణం, మట్లి సొసైటీ అధ్యక్షులు రామంజుల రెడ్డి ఆది వారం ఎస్ఐ ను కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు సామరస్యంగా పరి ష్కరించాలని వారు ఆయనను కోరారు.

## మూడు గ్రామాలతో పాటే అగ్రహారానికి పరిహారం

రెండు నెలల్లో పరిహారం... ఐదు సెంట్ల స్థలం : ఎం.డి. వెంకటరెడ్డి

రాజంపేట, ఒబులవారిపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



ఎంతో కాలంనుంచి ముగ్గురాళ్ళ గనులు తో ముప్పు తిప్పలు పడుతున్న, మంగంపేట అగ్రహారం గ్రామానికి ఊరట కల్గింది. ఆదివారం తిరుపతికి వచ్చిన ఎం. డి. ని అగ్రహారం గ్రామం అధినేత ఓరు గంటి నవీన్ గ్రామస్థులతో కలిసి కలి శారు. ఈసందర్భంగా, అగ్రహారం గ్రామ స్థు ల సమస్యలను, ఎం. డి. వెంకట రెడ్డికి గత రెండు దశబ్దలా నుంచి పడుతున్న అవస్థలను నవీన్ క్షుణ్ణంగా వివరించారు. దీంతో ఎం. డి.. స్పందించి, కాపుపల్లె, రెండు దళితవాడలైన మూడు గ్రామాలకు ఎరకమైన పరిహారం, ప్యాకేజి అంది స్తామో అగ్రహారం గ్రామానికి అంద జేస్తామని, సురక్షిత ప్రాంతానికి తరలించి ఒక్కో కుటుంబానికి, ఐదు సెంట్లు స్థలం ఇస్తామన్నారు. ఇదంతా కేవలం రెండు నెలల లోపే పరిహారం అందజేసి, ఇంత కాలం గనులు అభివృద్ధి కోసం పడిన కష్టాలనుంచి విముక్తి కల్గిస్తామని గట్టి హామీ ఇచ్చి ఎం. డి. భరోసా ఇచ్చారు. దీంతో నవీన్, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్య ల వినతి పత్రాన్ని ఎం. డి. కి అందజేశారు. ఈ సమావేశంలో, వై. సి. పి, మండల కన్వీనర్ సాయికిశోర్ రెడ్డి, మంగంపేట మాజీ, ఎం.పి.టి.సి. పోకూరు సుబ్రహ్మణ్యం, ఎంప్లాయిస్ నాయకుడు మురళి, ఓరుగంటి అనీల్,ఖాదర్ భాష లు ఉన్నారు.

## పిల్లలను బాగా చదివించాలి

– తాలూకా సీఐ ఉలసయ్య

కడప క్రైం, జూన్ 4, ప్రభాతవార్త:



కడప నగర శివారులోని సంచార జాతికి చెందిన బుడగ జంగం కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో తాలూకా సీఐ ఉలసయ్య మాట్లా డుతూ బేడ బుడగ జంగాల ప్రజలు రాయలసీమలో ఆయా పట్టణాలలో జీవిస్తున్న మీ వర్గానికి చెందిన వారు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ వారి పిల్లలను విద్యా వంతులు చేస్తున్నారు. ఇక్కడ మీరైతే అభివృద్ధి చెందలేక పిల్లలను విద్యా వంతులు చేయక కులవృత్తి పేరుతో బిక్షాటన చేస్తూ పిల్లలు బాల కార్మికులుగా చేస్తూ చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారు. మీ వృత్తికి విరుద్ధంగా చెత్త కాగితాల పేరుతో మహిళలు అర్ధరాత్రి వేళ పట్టణంలోని వీధుల్లో సంచరిస్తు న్నారు. ఇప్పటి నుంచి ఎవరైనా పిల్లలను చదివించకపోయినా అర్ధరాత్రి వేళ రోడ్ల మీద ఆడ పిల్లలు కనబడినా చిన్నపిల్లతో బిక్షాటన చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటామని మీ భర్తలపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కాలనీలో మీ జాతికి చెందిన ఒక కుటుంబంలోని డిగ్రీ పూర్తి చేసుకున్న రవి తేజను కష్టపడి చదివించిన వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్య క్రమం లో ఎస్సైలు రామకృష్ణ, హుసేన్ ఏఎస్సైలు సుబ్బరాయుడు, మల్లయ్య, బుడగజంగం కాలనీ నాయకులు శ్రీరాములయ్య, రాజు, పస్తం ఆంజనేయులు, వాలంటీర్, రవితేజ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పూలే సేవారత్న అవార్డు గ్రహీత లింగమూర్తికి సన్మానం

కడప వైద్య విభాగం, జూన్ 4, ప్రభాతవార్త:



బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రొద్దు టూరు అధ్యక్షుడు రామాంజ నేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పుర స్కార కార్యక్రమానికి పూలే సేవా రత్న అవార్డు వచ్చినందుకు జిల్లా అధ్యక్షుడు దత్తల లింగమూర్తిని ప్రజా ప్రతినిధులైన అనంతపురం జిల్లా ఎంపీ తలారి రంగయ్య, కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, అధికారులు బీసీ సంఘ ప్రతి నిధులు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహా దారు సుంకేసుల ఖాదర్‌బాషా, జిల్లా ఉపాధ్యక్షులు పస్తుం అంజి, ఆర్ల గంగయ్య సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధిక రక్తస్రావంతో బాలింత మృతి



రాజంపేట జూన్ 4, ప్రభాతవార్త

పుల్లంపేట మండలం, టి. కమ్మబలిజపల్లె హరిజనవాడకు చెందిన ఇందు కూరి మణెమ్మ (35) శనివారం ప్రసవం కోసం రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చేరింది. ఆదివారం సాయంత్రం బిడ్డను ప్రసవించింది. తర్వాత అధికస్రావం కావడంతో మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మణెమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మామిడికాయ రైతులను ముంచుతున్న..

(మొదటి పేజీ తరువాయి)

అప్పుల ఊబిలోకి కూరుకు పోయేలా చేస్తున్నారు. ధరలను పూర్తిగా తగ్గించి ఢిల్లీలో ధరలు లేవంటూ తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఢిల్లీ వ్యాపారులతో ఎక్కువ ధరలకు లాలూచీ పడి ధరలలో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారనే ఆరోపణ లు బలంగా వినిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా మామిడి కాయ రైతులను నిండా ముంచుతున్నారనే విమర్శలు గుప్పి స్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని పండించిన రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసు కోవాలని రైతులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పండించిన పంటకు రైతుకు గిట్టుబాటు ధరలు వచ్చేలా గట్టి చట్టాలు తీసుకురావాలని ఆర్థిక విశ్లేషకులు, పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రేషన్‌బియ్యం మాఫియాను అరికట్టాలి

మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరులో పౌరసరఫరా ల శాఖ సంబంధించిన గోదాము నుండి డీలర్లతో సంతకాలు చేయించి, గోదాము నుండే రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతా లకు అక్రమార్కులు తరలిస్తున్నారని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అన్నారు. పేద ప్రజల రేషన్ బియ్యం నెలకు ఇరవై లారీలు అక్రమంగా బయటికి వెళుతున్నాయని, ఇది ప్రొద్దు టూరులో అధికారపార్టీ ప్రజా ప్రతినిధి అండదండలతోనే జరుగుతోందని, బియ్యం అక్రమంగా తరలించే వారిలో, ఓ ప్రముఖ పత్రికా విలేఖరి, మరో వ్యక్తి కలిసి గోదాము నుండే రేషన్ బియ్యాన్ని తరలి స్తున్నారన్నారన్నారు. స్టాక్ పాయిం ట్ నుండే రేషన్ బియ్యం వెళుతుంటే తహసి ల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రొద్దుటూరు తహసిల్దార్ వచ్చినప్పటి నుండి మూడున్నర నుండి ఐదు కోట్ల వరకు సంపాదించాడని మాజీ ఎమ్మెల్యే వరద ఆరో పణలు గుప్పించారు. ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్ ఎందుకు తహసిల్దార్ పై దృష్టి కేంద్రీకరించలేదని ఆయన అన్నారు. బియ్యం దందా కోసమే తహసిల్దార్ ఇక్కడ ఉన్నారన్నారు. బియ్యం స్టాక్ మొత్తం నిల్వ లేకపోవడంతో నిన్నటి దినం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించా రన్నారు. అధికారులు, అక్రమార్కుల పై జిల్లా కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఎర్రన్న, ఘంటసాల వెంకటేశ్వర్లు, రాజు వారి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు జూన్ 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గం లోని ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థి క ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే తన లక్ష్యమని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ ఆలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు సోముల వారిపల్లె గ్రామంలోని బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని సుమిత్రకు ఆయన 48వేలు విలువచేసే లెనోవో లాప్టాప్‌ను ఉచితంగా అందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సా ధించిన పేద విద్యార్థులకు పది మందికి ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా అం దించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉన్నత చదువులకు ఆర్థిక స్తోమత లేని విద్యా ర్థుల కు ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించమన్నారు అందులో భాగంగా తన తండ్రి మరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీటెక్ విద్యార్థిని సుమిత్రకు లా ప్టాప్ అందించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సుమిత్ర మాట్లాడుతూ బీటెక్ ఇంజనీరింగ్‌లో ల్యాప్టాప్ అవసరం చాలా ఉందని, కొనే స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ లాప్టాప్ ఉచి తంగా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా చల్లా రాజ గోపాల్‌కు రుణపడి ఉంటానని ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మూర బోయిన శ్రీనివాస యాదవ్ సీతంపల్లి రమణ పాల్గొన్నారు.

## విద్యతోనే కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యం

బిసి ప్రజా చైతన్య సమాఖ్య సభలో వక్తలు

ప్రొద్దుటూరు జూన్ 4, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి ఒక ఆశయం తో చదువితేనే వారి కుటుంబ గౌరవం ఆర్థిక అభి వృద్ధి సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పొద్దు టూరు బిసి ప్రజా చైతన్య సమాఖ్య 13వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిభకు పట్టాభిషేకం పేరుతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు ప్రజ్ఞా పురస్కార ప్రధానోత్సవం జరిగింది. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ ఆర్వీఎస్ రమేష్ యాదవ్, హైదరా బాద్ ఇన్కమ్ టాక్స్ అదనపు కమిషనర్ బి యాదగిరి, బీసీ కార్పొరేషన్ ఈడీ వీ బ్రహ్మయ్య ముఖ్య అతిథులుగా కడప జిల్లా బీసీ సమా ఖ్య అధ్యక్షులు లింగమూర్తి బిసి యువ నేత నల్లబోతుల నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో 13 సంవత్సరాలుగా బీసీ కులాలకు చెందిన ఉత్తమ ఫలితాలు అందుకున్న విద్యార్థు లకు ప్రోత్సాహం అందించి వారు ఉన్నత శిఖరాలు అందుకోవాలని సంకల్పంతో ప్రజ్ఞా పురస్కా రాలు ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. బీసీలు చైతన్య వంతమైనప్పుడే ఏదైనా సాధించ వచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితేనే ఉన్నత స్థానంలో రాణిస్తారని పేర్కొన్నారు. చదివే కాకుండా అవగాహన చేసుకుని నేర్చు కున్న వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న స్థానంలో కాకుండా మరింత ఉన్నత స్థానానికి చేరుకోవడానికి ఆర్బిక్ మార్పు కోగలిగినపుడే సాధ్యమవుతుందన్నారు. సాధారణ పరీక్షల్లో ఉన్న జ్ఞానం పోటీ పరీక్షలలో సరిపోదని చదివిన దాన్ని అర్థం చేసుకొని నేర్చుకొంటేనే జీవితంలో అత్యున్నత స్థానం సాధ్యమవుతుందన్నారు. బొర్రా రామాంజనేయులు మాట్లా డుతూ బిసి సమాఖ్య ద్వారా ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటం చేసి సాధిం చుకో గలిగామన్నారు. సమాఖ్య ఆధ్వ ర్యంలో బీసీ కులాల వివాహ పరిచయ వేదిక ను కూడా ఏర్పాటు చేసే దిశగా అడు గులు వేస్తున్నామన్నారు పేద బీసీ ప్రజలకు ఉచిత వివాహాలు జరిపించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు బీసీలలో ప్రశ్నించే తత్వం రావాలని ఆయన కోరారు ప్రొద్దుటూరులో మొత్తం 2,41, 196 ఓటర్లు ఉండగా అందులో 1,52,000 ఓటర్లు బీసీలు ఉన్నారన్నారు బీసీలంతా ఏకమై సమస్యలపై పోరాటం చేస్తూ మన హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10వ తరగతి, ఇంటర్మీడ యట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో బిసి ప్రజా చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి జింక మార్కండేయ కోశాధికారి మడక సంతయ్య సభ్యులు వెల్లాల భాస్కర్ పి సుబ్రహ్మణ్యం సుంకర వేణుగోపాల్ జానపద కళాకారులు ఖమ్మం పాములేటి బాలగంగాధర్ తిలక్ గాయని గీతామాధురి పాల్గొన్నారు.

## వికలాంగులను అన్ని విధాల ఆదుకోవాలి

నెట్లపల్లి శివరామ్

మైదుకూరు జూన్ 4, ప్రభాతవార్త



వికలాంగులను అన్ని విధాల ఆధుకోవాలని నారా లోకేష్ ను కోరిన నెట్లపల్లి శివరాం. యువ గళం పాదయాత్ర 117 రోజు కొన సాగుతున్న సందర్భంగా మైదుకూరు తెలుగుయువత జిల్లా అధికార ప్రతి నిధి నేట్లపల్లి శివరామ్ తెదేపా వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు మురళి వివిధ రకాల విభిన్న ప్రతిభా వంతులతో కలిసి భూమాయపల్లి విడిది కేంద్రం వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి ఆదుకోవాలని వినతిపత్రం అందిం చారు. తెదేపా ప్రభుత్వంలో మన నాయకుడు చంద్రబాబు నాయుడు మానవతా వాధంతో మూడువేల రూపాయలు పింఛను పెంచారని,రాయితీ రుణాలు ఇచ్చారని, ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక నిబంధనలు పెట్టి పింఛన్లు తొలగించిందని నారా లోకేష్ కు విన్నవించారు, వైసిపి ప్రభుత్వం వచ్చాక వికలాంగులను అన్ని విధాలా అన్యాయం చేసిందని తెదేపా ప్రభుత్వం వచ్చాక వికలాంగులా జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.

## శిల్పారామంలో అలరించిన విద్యార్థుల నృత్యాలు

కడప కార్పొరేషన్, జూన్ 4, ప్రభాతవార్త:

శిల్పారామంలో పాఠశాల విద్యార్థుల నృత్యాలు వీక్షకులను కనువిందు చేశాయి. విస్పా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో కడప దేవా డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ఆదివారం కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపై సినీ డ్యాన్సులు వీక్షక ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పలెల్లూరు వేషధారణలో లంబాడీ ల డ్యాన్స్‌లతో ప్రేక్షక హృదయాలను చూరగొన్నారు. అనంతరం సినీ గీతాలకు స్టెప్పులు వేశారు. జానపద నృత్యాలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలనాధికారి పి. శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఆకేపాటి



వీరబల్లి, జూన్ 4 ప్రభాతవార్త : మండలంలోని వంగిమల్ల పం చాయతీలోని కస్పాలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయాన్ని ఆదివారం ఉభయ జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగాముందుగా స్థానిక వైసీపీ నాయకులు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఇంటికి వచ్చారు అక్కడ కొద్దిసేపు పార్టీ నాయకులతో చర్చించడం జరిగింది అనంతరం ఆయన ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తో కలసి పెద్దూరు కస్పాలోని ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి అక్కడ ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయ కమిటీ అధ్యక్షులు వైసీపీ నాయకులు రమేష్ రెడ్డి ఇంటికి వెళ్లడం జరిగింది. అక్కడనే ఆయన ఏర్పాటుచేసిన అల్పా హార విందులో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న వైసిపి నాయకులతో సర్పంచ్ లతో పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలపైచర్చించడమే కాకుండా రాబో యే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పార్టీ విజయం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గపు స ర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి పెద్ది వీడు సొసైటీ అధ్యక్షుడు అమ ర్నాథ్ రెడ్డి సానెపాయ సర్పంచ్ నీతి ఆంజనేయులు తాటి గుంటపల్లి సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి డి. రచపల్లి సర్పంచ్ గంగులమ్మ స్థానిక వైసీపీ నాయకులు సుబ్బరామరాజు శ్రీరాముల్ రెడ్డి, రవి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు పతనం తప్పదు

- తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు



కడప వైద్యవిభాగం, జూన్ 4, ప్రభాతవార్త: జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైత న్య పరిచేందుకు యువగళం పేరుతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని ప్రజా వెల్లువలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పతనం కాక తప్పదని తెదేపా కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. తెదేపా జిల్లా పార్టీ కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కడప అసెంబ్లీ పరిధిలోని మంగళవారం లోకేష్ పాదయాత్ర పార్టీ ఇన్ ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ఆధ్వర్యంలో ఉంటుందని పాదయాత్రకు తెదేపా కార్య దర్శులు ప్రజలు విరివిగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయా లని ఆయన అన్నారు. తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 11వ డివిజన్ ఇన్‌ఛార్జి దేరంగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## హృదయ పరిశోధకుడు దేవుడే

జమ్మలమడుగు, జూన్ 4, ప్రభాతవార్త:



మనిషి తనను ఎవరూ చూడ డం లేదని రహస్య పాపాలు చేస్తుంటాడని, అయితే సృష్టికర్త అయిన దేవుడు మానవుని అంతరంగాన్ని కూడా చూడగలడని దైవ సేవకులు బోనం ప్రభుదాస్ పేర్కొన్నారు. ఆది వారం వద్దిరాల విశ్వాస గృహంలో జరిగిన ఆరాధన కార్యక్రమంలో ప్రభుదాస్ బల్ల వర్తమానాన్ని అందిం చారు. హృదయ లోతులను పరిశీలించే దువుని కనుసన్నల్లో మానవులు భయభక్తులతో జీవించాలని ఆయన తెలిపారు. కొందరు దేవునితోనే అబద్దాలు చెబుతూ అక్రమాలు చేస్తుంటారని అందుకు తగిన ప్రతిఫలాన్ని వారు తప్పక అనుభవించితీరుతారని ఆయన బైబిల్‌లోని పలు లేఖనాలు ఉదహరించి వివరిం చారు. విశ్వాసులు ఎప్పటికప్పుడు తమను తాము పరీక్షించుకొని ఎక్కడ తప్పి పోయామో సరిచేసుకొని శేష జీవితాన్ని పరిశుద్ధతతో గడపాలని ఆయన పిలుపు నిచ్చారు. మానవ జీవితం యాత్ర లాంటిదని, ఇహలోక యాత్ర ముగియగానే మన సొంత గృహానికి అంటే దేవుని వద్దకు చేరుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, జూన్ 4, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలం పొన్నతోట గ్రామంలో ఏరువాక పౌర్ణ మి కార్యక్రమంలో జమ్మల మడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండగ, తొలకరి ఆసన్న మయ్యే సమయంలో దున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకొని సేద్యం మొదలు పెట్టే ఉత్సవమే ఏరువాక. భూమిని, పశువులను, సేద్యం పనిముట్లను పూజించే పండగ ఇది. ప్రజలకు రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఏరువాక రోజు రైతులందరూ వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. చం ద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండగ చేయడం జరిగింది. రాష్ట్రంలో జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయా రన్నారు. నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం, కొను గోళ్లు, రైతు లకు యంత్ర పరికరాలు పంపిణీ లో వైఫల్యం చెందారు. రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరి తాడు బిగిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి మల్లి కార్జు న, గంగాధర్, బాలరాజు, శంకర్, ఆంజనేయులు, రమణ య్య, బాలు, ఆంజ నేయులు, సుబ్రమణ్యం, సంజీవ్, వెంకటేష్, మల్లారెడ్డి, జనార్ధన్, ప్రతాప్, రాజ శేఖర్, కొండలరావు, ప్రసాద్, రామాంజి, ప్రసాద్, చంద్ర, బాలవర్ది బాల గుర్ర ప్ప, గుర్రప్ప, పుల్లన్న, పొన్నతోట శ్రీను, రైతులు, తెదేపా నాయకులు, కార్య కర్తలు, దేవుగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను కలిసిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల సురేంద్ర

వీరబల్లి జూన్ 4, ప్రభాతవార్త



కడప జిల్లా కాజీపేటలో యువ గళం పాదయాత్రలో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆదివారం వీరబల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేం ద్ర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరబల్లి మండలంలో నెలకొన్న రాజకీయ స్థితిగతులను, టిడిపి బలోపేతం, కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. వీరబల్లి మండలంలో టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టి గా, ఐక్యంగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని నారా లోకేష్ దిశా నిర్దేశం చేసినట్లు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర తెలిపారు.

## 28వ రోజుకు చేరుకున్న వేసవి శిక్షణ శిబిరం

కడప కార్పొరేషన్, జూన్ 4, ప్రభాతవార్త:

కడప జిల్లా కేంద్ర గ్రంథా లయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ఆదివారానికి 28వ రోజుకు చేరుకుంది. విద్యార్థులకు సంగీతంపై అవగాహన కల్పించినట్లు డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్ తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్, క్రాఫ్ట్, కథలు, డ్యా న్స్ తరగతులను వేసవి శిక్షణా శిబి రంలో నిర్వహించారు. మైండ్ రీడింగ్ అంశంపై విద్యార్థులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయాధికారులు, సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు.

**పేరు మార్చుకోబడినది**

వల్లిమి అభిషి టూ వల్లిమి అభిషై పేరు మార్చుకోబడినది తల్లి : వల్లిమి ప్రశాంతి, తండ్రి : వల్లిమి రమేష్. డొ.నెం. 3-181, అరవపల్లి, నాగిరెడ్డిపల్లి, పంచాయతి, నంద లూరు మండలం, అన్నమయ్య జిల్లా. పిన్‌కోడ్ : 516 150, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 88858 10117.

**NAME CHANGE**

Vallimi Prasanthi W/o. Vallimi Ramesh, Mother of Vallimi Abhishai I Have Changed My Son Name From Vallimi Abhishi to Vallimi Abhishai D.No. 3/181, Aravapalli, Nagireddy palli, Nandalur Mandal, Annamayya District, Pin code : 516 150, Andhra Pradesh. Mobile No. 8885810117.

# కలికిరికి నేడు వైస్‌చాన్సలర్ రాక

కలికిరి, జూన్ 4, ప్రభాతవార్త:

కలికిరి జేఎన్‌టీయూ కళాశాలకు ఈ నెల 5వ తేదీన అనంతపురం జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ రంగజనార్దన్ రానున్నట్లు జేఎన్‌టీయూ కళాశాల సిబ్బంది తెలిపారు. కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులతో పరిచయ కార్యక్రమాలు అలాగే జేఎన్‌టీయూ కళాశాలలోని బాలికల, బాలుర హాస్టల్‌కు సంబంధించి కొత్తవారికి టెండర్లు రావడంతో అన్ని విషయాలపై చర్చించేందుకు వైస్ చాన్సలర్ రానున్నట్లు సిబ్బంది సూచించారు.

# వైభవంగా అమ్మవారికి శిల్లు బోనాలు



కలికిరి, జూన్ 4, ప్రభాతవార్త:

మండలంలోని గుండ్లూరులో గ్రామ దేవతగా వెలసిన శ్రీ మూలస్థానమ్మ అమ్మవారి తిరునాళ్లలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు శిల్లు బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం పంచాయతీలోని పలు గ్రామాల నుంచి బళ్లారి డ్రమ్స్, చెక్కభజనలతో భక్తులు బోనాలు తీసుకొచ్చి తమ భక్తిని చాటుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయాన్ని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు చేశారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై ఎస్.కె.రహీముల్లా తన సిబ్బందితో పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారిని భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శించుకున్నారు. అలాగే రాత్రి చాందినీ బండ్లతో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

# నేడు పోతబోలులో వేరువెనగ విత్తనకాయలు పంపిణీ

మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని పోతబోలు జెండామాను వద్ద ఎమ్మెల్యే నవాజ్‌బాషాచే నేడు ఉదయం 9గంటలకు వేరుశెనగ విత్తనకాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయాధికారి తెలిపారు. విత్తనకాయలను రైతులు నేడు సోమవారం ఉదయం 9గంటలకు తప్పక హాజరై వేరుశెనగ విత్తనకాయలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# వైభవంగా కొట్టాల గంగమ్మ జాతర

తంబళ్లపల్లె, జూన్ 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కొటాల పంచాయతీలో వెలసిన కొటాల గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టిరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి దీలు బాణాలు, పొంగళ్లు ఊరేగింపుగా వచ్చి సమర్పించారు. రాత్రి ఆలయం విద్యుత్తు దీపాలంకరణతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి చాందినీ బండ్ల మెరవణులు, చెక్కభజనలు, కోలాటాలు, పిల్లనగ్రోవి వాయిద్యాలు, పోతులరాజు విన్యాసాలు ప్రత్యేక వాయిద్య బృందాలతో జాతర కోలాహలంగా జరిగింది.

# తెదేపాకు భవిష్యత్తు గ్యారెంటీ అవశ్యం

**– కుడుం శ్రీనివాసులు, నారాయణస్వామిరెడ్డి**



బి.కొత్తకోట, జూన్ 4, ప్రభాతవార్త:

మాజీ సీఎం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరులోనే రాష్ట్రానికి తద్వారా తెదేపాకు ఈ ఏరువాక పౌర్ణమి సాక్షిగా గ్యారెంటీ ఏర్పడిందని తెదేపా నియోజకవర్గం పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు నారాయణస్వామిరెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు టీడీపీ మేనిఫెస్టో గ్యారెంటీగా నిలుస్తుందని దీంతో రాష్ట్రం సస్యశ్యామలం కాగలదన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రైతులకు అన్నదాత పథకంతో రైతే రాజై రాష్ట్రం అన్నపూర్ణగా నిలుస్తుందని మహిళలకు మహాశక్తి పథకం భవిష్యత్తులో మహిళా శక్తిగా ఏర్పడుతుందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, బీసీలకు రక్షణ చట్టం, పేదలు సంపన్నులను చేయడం ఈ పథకాలతో చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్రప్రదేశ్ కాగలదన్నారు. అవినీతి, అరాచకం, దౌర్జన్యం, రైతుల ఆత్మహత్యలు, మహిళలపై అత్యాచారాలు లేని రాష్ట్రంగా ఏపీని చంద్రబాబు తీర్చి దిద్దగలడన్నారు. జగన్ నాలుగేళ్ల దుష్టపాలనకు చరమగీతం పాడడం ఖాయమన్నారు. యువతకు యువగళం పేరుతో పరిశ్రమలతో పాటు ఐదేళ్లలో 5లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు చెల్లించే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం పరిచే బాధ్యత మన అందరినీ అని ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్, మండల టీడీపీ కార్యదర్శి దేవరింటి కుమార్, పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ, మాజీ ఉపసర్పంచ్ షఫీవుల్లా, చాకన రాజా, కుక్కల ప్రసాద్, కనకంటి ప్రసాద్, పొదుగు శ్రీనివాసులు, బీరంగి ఆనంద్, గోపి, బైరిశెట్టి, గట్టు వెంకట నారాయణ, బాలసానిపల్లె అంజి, నాయకులు పాల్గొన్నారు.

# చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం



వాల్మీకిపురం, జూన్ 4ప్రభాతవార్తః

గత కొంతకాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్న చుక్కల భూముల సమస్యకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంపూర్ణ పరిష్కారం చూపిందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో చుక్కల భూములు ఉన్నాయని ప్రస్తుతం ఇవన్నీ నిషేదిత జాబితా నుంచి తప్పించి వీటిని పట్టా భూముల విధంగా సంపూర్ణ హక్కులు కల్పించారన్నారు. గత ప్రభుత్వాలు చుక్కల భూములతో రైతులు బాధపడుతున్న పట్టించుకున్న పాపాన పోలేదు. నిరుపేద రైతుల ఇబ్బందులు గమనించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చుక్కల భూములకు పరిష్కారం చూపి రైతులను ఆదుకున్నారన్నారు. తదుపరి మండలంలోని రైతులకు చుక్కల భూములపై ప్రభుత్వం అందించిన హక్కు పత్రాలను ఎమ్మెల్యే రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచి కేశవరెడ్డి, నాయకులు చింతల ఆనందరెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ కలీమ్, రఘు, షబ్బీర్, అక్బర్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర



వాల్మీకిపురం జూన్ 4 ప్రభాతవార్తః

పట్టణంలో కొలువైన శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. గత వారం రోజులు నుంచి జరుగుతున్న జాతరమహోత్సవాలు ఆదివారం అమ్మవారికి దీలు బోణాలు సమర్పణతో బోనాల పండుగ ప్రారంభమైంది. అనంతరం వాల్మీకిపురం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాల మహిళలు మంగళవాయిద్యాలు మద్యలో బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి బోనాన్ని సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. విశేషాలంకరణలో ముసా_బైన శ్రీనల్ల వీర గంగాభవాని అమ్మవారు పుష్పపల్లకిలోని సింహ వాహనంపై అధిరోహించి వాల్మీకి క్షేత్రంలోని నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దర్శిం చుకున్న భక్తులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నా రు. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలిరావడంతో ఆలయపరిసరాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు జనార్ధన్‌స్వామి, ఆలయ అభివద్దికమిటీ ఛైర్మన్ మొరం రెడ్డి రామ్‌కు మార్‌రెడ్డి,ఆలయ ధర్మకర్త ఆనందశెట్టి, సభ్యులు నారాయణరెడ్డి, బలరాం, పులి బ్రదర్స్ భక్తులు పాల్గొన్నారు.

# ఒడిశా రైలు ప్రమాదం కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**మతుల కుటుంబాలకు రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేష్ జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్**

పీలేరు, జూన్ 4 ప్రభాతవార్తః



ఒడిశా రాష్ట్రంలోని బాలాసోర్ సమీపంలో జరిగిన కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదం కుటుంబాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆదుకోవాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేష్ జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్ డిమాండు చేశారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంలోని రైలు ప్రమాదంలో పూర్తి స్తాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని గాయాలపాలైన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. రైలు ప్రమాద ఘటనలో 233 మందికి పైగా చనిపోయారన్నారు రైలు ప్రమాదంలో వేలాదిమంది క్షతగాత్రులైనారన్నారు. ఘటనకు కారణమైన రైల్వే అధికారులు తక్షణమే రైల్వే అధికారులు తక్షణమే సస్పెండ్ చేసి చనిపోయిన వారికి ఒక్కోక్కకుటుంబానికి రూ.50లక్షలు ఎక్స గ్రేషియా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్య క్రమం లో మహేష్‌రాజు, శశి , గోపి తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక



కురబలకోట, జూన్ 4 ప్రభాతవార్త:

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బిటెక్ చదివే 30మంది విద్యార్థులు ఈస్ట్‌కోస్ట్ రైల్వేస్ భువనేశ్వర్‌లో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఒకనెల పాటు విద్యార్థులు ఈ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటారని, రైల్వేస్ లోజరిగే పనితీరు, అందులో వాడే పరికరాలపై విద్యార్థులు పనిచేస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, విభాగాదిపతి డాక్టర్ ముప్పాలక్ష్మణరావు, ప్లేస్‌మెంటు ఆఫీసర్ ద్రుపద్‌వర్మ, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# బీజేపీ మతోన్మాద శక్తిని కూకటివేళ్లతో పెకలిద్దాం

**– సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు**



బి.కొత్తకోట, జూన్ 4, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, పాసిస్ట్ శక్తిని ప్రజా పోరాటాల ద్వారా కూకటివేళ్లతో సహా పెకలిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు ఉద్ఘాటించారు. ఆదివారం ఆయన స్థానిక సీపీఐ కార్యాలయంలో ఎనియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలో మత ఘర్షణల చిచ్చు పెట్టి వందలాది మంది ప్రజల ప్రాణాలను బలిగొందన్నారు. హిజాబ్ సమస్యను లేవనెత్తి ముస్లింలలో అభద్రతా భావాన్ని రెచ్చగొట్టి హిందూ మతోన్మాదాన్ని ప్రేరేపిస్తుందని విమర్శించారు. నూతన పార్లమెంటు భవాన్ని దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మ ప్రారంభించాల్సిందిపోయి కనీస ఆహ్వానం కూడా ఆమెకు లేకపోవడం దేశద్రోహ చర్యగా అభివర్ణించారు. పాఠ్యాంశాలలో దేశ స్వతంత్రం కోసం ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్ జీవిత చరిత్రను తొలగించి ఆ స్థానంలో బ్రిటీష్ వారికి లొంగిపోయిన సావర్కర్ జీవిత చరిత్రను పెట్టడం దేశభక్తిని అగౌరవపరచినట్లు కాదా అని ప్రశ్నించారు. బీజేపీతో దోస్తీ కట్టడానికి వైకాపా ఇటు తెదేపా, జనసేన పోటీ పడి వెంపర్లాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి బీజేపీ ఏమీ ఒరగబెట్టిందని వీరు ఇలా వ్యవహరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు, ప్రత్యేక హోదా, విభజన హామీలు, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ, రైల్వే జోన్ చేయకుండా ఆంధ్ర ప్రజలకు పచ్చి మోసం చేసినట్లు చెప్పారు. గత వర్షాలకు తెగిపోయిన పింఛ, అన్నమయ్య ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలని, నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు బషీర్‌ఖాన్, అష్రఫ్ అలీ, అంజనప్ప, శంకర, తంబయ్య శెట్టి, ఆనంద్, జవహర్ బాబు, షమీవుల్లా, గంగులప్ప, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

**డిఎస్‌పి కేశప్ప**



మదనపల్లెక్రైం, జూన్ 4 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలో గ్రాఫిక్ నియంత్రణకు పటిష్ట మైన చర్యలు తీసుకొంటున్నా మని ట్రాఫిక్ విభాగానికి ఎస్ పి 20మందిని ప్రత్యేక సిబ్బం దిని నియమించారని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఈ సంద ర్భంగా డిఎస్‌పి కేశప్ప మాట్లా డుతూ జిల్లా ఎస్‌పి గంగాధర్‌రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు పట్టణానికి నూతనం గా 20మంది ట్రాఫిక్ సిబ్బందిని నియామకం చేశారని, సిబ్బంది అందరూ సమయపాలన పాటించి క్రమశిక్షణతో ట్రాఫిక్ విధులను సక్రమంగా పాటించాలని, ప్రధాన ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్‌సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావివ్వకుండా విధులునిర్వహించి పోలీస్‌శాఖకు మంచిపేరు తీసుకురావాలని ఆయన కానిస్టేబుల్స్‌కు సూచించారు. వేసవికాలం దృష్ట్యాట్రాఫిక్ సిబ్బందికి ఆయన ఎండ వేడిని తట్టుకునేందుకు ప్రత్యేకమైన టోపీలను అందజేశారు. వేసవి కాలంలో విధి నిర్వహనలో అప్రమత్తుండగా, ఆరోగ్యంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ అవుట్‌పోస్టు ఇన్‌చార్జ్, ఏఎస్‌ఐ రెడ్డిప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్క స్వైర విహారం 32మందికి గాయాలు

మదనపల్లెక్రైం, జూన్ 4 ప్రభాతవార్త:



తిరుణాలలో ఓ కుక్క స్వైరవివాహారం చేసి వీరంగం సృష్టించింది. మదనపల్లె మండలం మాలేపాడులో శనివారం రాత్రి చెన్నకేశవ స్వామి తిరుణాలు వైభవంగా జరిగింది. ఈతిరుణాలకు వందలాదిగా తరలివచ్చిన భక్తులపై అక్కడున్న ఓ కుక్క వీరంగం సృష్టించి కనపడినవారిపై దాడిచేసి కరిచింది. దీంతో సుమారు 32మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారంతా జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించిన ఎస్ఐ



కురబలకోట, జూన్ 4 ప్రభాతవార్త:

కురబలకోట మండలంలోని జడ్పిహైస్కూల్‌లో దిగువ బోయపల్లె యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్స్‌ను ముదివేడు ఎస్ఐ బుబీనతాజ్ టాస్‌వేసి ప్రారంభించారు. అనంతరం ఆమె బ్యాట్‌పట్టి ఒక్క షాట్‌కొట్టి మ్యాచ్‌ను ప్రారంభించారు. తంబళ్ళపల్లెలోని నక్కలవారికోట ముదివేడు పోలీస్‌జట్లు మొదటగా తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్‌జట్టు 8ఓవర్లకుగానూ 124పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన నక్కలవారికోట జట్టు కేవలం 44పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఈ టోర్నమెంటులో పలు జట్లు పాల్గొన్నాయి. అయితే ఎగువబోయపల్లె బి జట్టు టీమ్, దిగువబోయపల్లె సి జట్టు తలపడగా ఎగువబోయనపల్లె జట్టు విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్, పడగదిన్నెమీదపల్లె జట్టు తలపడగా పడగదిన్నెపల్లె జట్టు విజయం సాధించింది. కట్టుదిట్టమైన బౌలింగ్‌చేసి పడగదిన్నెపల్లె జట్టు విజయం సొంతం చేసుకొంది. మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన ప్లేయర్‌కు కేసి.రామచంద్ర చేతుల మీదుగా బహుమతిని అందించారు. మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌కు ఎంపికైన నాగార్జున, సుబ్బారెడ్డి, గణేష్, రామ్మూర్తిలకు బహుమతులను అందజేశారు. సోమవారం, మంగళ, బుధవారాల్లో జరిగే మ్యాచ్‌లకు నూతనంగా జట్లను నమోదుచేసుకొని టోర్నమెంటులో పాల్గొనవచ్చునని ఆర్గనైజింగ్ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శబాష్ వాలంటరీ

**120కిలోమీటర్లు వెళ్ళి ఫించన్ అందజేత**

రామసముద్రం, జూన్ 4 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని వాలంటీర్ హరిప్రసాద్ తన ఉద్యోగ బాధ్యతను గుర్తించుకొని 120 కిలోమీటర్లు వెళ్ళి ఫించన్‌ను అందజేసి మండలంలో పలువురిచే శబాష్ అనిపించుకొన్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. రామసముద్రం మండల కేంద్రంలోని వాల్మీకివీధికి చెందిన బలరామయ్య ఫించన్‌దారడు గత వారం రోజులుగా తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో యూరిన్‌ప్రాబ్లంతో ఆపరేషన్ చేయించుకొని చికిత్సలు పొందుతున్నాడు. అయితే ఈనెల 1వతేదిన ఫించన్ ఇవ్వడానికి వెళ్ళిన వాలంటీర్ హరిప్రసాద్ ఇంటికి వెళ్ళగా విషయం తెలుసుకొని నేరుగా తిరుపతిలో చికిత్సలు పొందుతున్న బలరామయ్య వద్ద బయోమెట్రిక్ తీసుకొని పెన్షన్ నగదును అందచేశాడు. అయితే బలరామయ్య దీంతో సంతోషపడి ముగ్దుడుఅయ్యాడు.

# నేడు గడప గడపకు ఎమ్మెల్యే

పెండ్లిమర్రి, జూన్ 4, ప్రభాతవార్త:

గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో సోమవారం మండలంలోని మాచనూరు గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి నిర్వపాల్గొంటారని పెండ్లిమర్రి ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తెలిపారు. సచివాలయ సిబ్బంది, అధికారులు మధ్యాహ్నం 1.30 గంటలకు మాచనూరు సచివాలయానికి చేరుకోవాలనికార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఉత్సాహంగా వేసవి శిక్షణా శిబిరం

కమలాపురం, జూన్ 4, ప్రభాతవార్త:



కమలాపురం గ్రంథాలయంలో ఆదివారం ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారిని ఎస్.నాగాంజలి విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి నీతి కథలు చదివించడం జరిగింది. అనంతరం చదరంగం, లూడో, క్యారం, తదితర ఆటలను నేర్పించారు.

# ఘోర రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వ భాధ్యతా రహిత్యమే

**వీసీకే పార్టీ రాష్ట్రనేత పిటిఎం శివప్రసాద్**

మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం జరిగిన ఒడిస్సా రాష్ట్రంలోని బాలాసోర్ ప్రాంతంలో ఘోర రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వ బాధ్యతా రహిత్యమేనని వీసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేల ప్రైవేటీకరణకు పూనుకొని శాశ్వత ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేసిందని, దీంతో రైల్వేశాఖలో ఉద్యోగుల కొరత అధికమై, ఉన్నవారికి ఉద్యోగపనిభారం పెరిగిందని గుర్తు చేశారు. సంపన్నులకోసం వందేమాతరం వంటి రైళ్ళువేసేందుకు మక్కువ ఉన్నవారు సామాన్యల కోసం జనరల్‌బోగీలను, స్లీపర్ కోచ్‌లను పెంచలేకపోతున్నారన్నారు. ఈ రైలు ప్రమాద దుర్ఘటనపై సుప్రీంకోర్టు చేత విచారణ జరిపించి బాద్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రమాద దుర్ఘటనలో మృతిచెందిన, గాయపడిన వారికి వీసికే పార్టీ తరపున ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు ఎక్సగ్రేషియాతో పాటు ఆ కుటుంబంలోని ఒక్కరికి ప్రభుత్వ శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ట్రాక్ మేనజ్‌మెంటు కాంట్రాక్టు వెంటనే రద్దు చేసి, ప్రభుత్వమే ట్రాక్ మేనేజ్‌మెంటు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీసికే నాయకులు పాల్గొన్నారు.

# 14నుంచి పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం



మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :

ఈనెల 14నుంచి జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభించనున్నట్లు జనసేన రాయలసీమక కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. ఆదివారం తన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం నేపథ్యంలో వైసిపి నేతల గుండెల్లో గుబులు పట్టుకొందని, ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని తెలిపారు. వారాహీ యాత్ర కోసం మదనపల్లె నియోజకవర్గం నుంచి నిరంతరం 10మంది వాలంటీర్లు వెలుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి విభాగ నాయకులు జగదీష్, రూరల్ అధ్యక్షులు గ్రానైట్‌బాబు, సనాఉల్లా, రెడ్డమ్మ, కుమార్, జనార్ధన్, లక్ష్మిపతి, మోహన్, నాగ, నవాజ్, శేఖర్, హరిక్రిష్ణ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాద మృతులకు ప్రగాఢ సానుభూతి

**జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్**

మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :

ఒడిస్సాలో గత రెండు రోజుల క్రితం జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన 300మంది జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి మృతి చెందిన వారికి ఆత్మశాంతి చేకూరాలని వాళ్ళ కుటుంబసభ్యులకు ప్రగాడ సానుబూతి తెలియజేశారు. అంతేకాకుండా ప్రమాద ఘటనలో గాయపడిన వారందరూ మెరుగైన వైద్యం చేయించుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు. అమరులైన వారి కోసం కమ్మవీధిలోని తన పార్టీ కార్యాలయంలో కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊటికి ప్రత్యేక ఆర్టీసి బస్సు

మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :

వేసవి సెలవులు ముగిస్తుండడంతో మదనపల్లె డిపో నుంచి ఊటికి ప్రత్యేక బస్సు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ ప్రత్యేకబస్సు ఈనెల 9వ తేది రాత్రి మదనపల్లె డిపో నుంచి బెంగుళూరు, మైసూర్ మీదుగా వెళ్ళి 10వతేది తెల్లవారుజామున ఊటీ చేరుతుందని, 11వతేది తెల్లవారుజామున ఊటి బయలుదేరి పైకార షూటింగ్‌స్పాట్, ముదిమలైపారెస్టు, బండిపూర్ ఫారెస్టుమీదుగా మైసూర్ ప్యాలెస్, జూపార్కు, బృందావన గార్డెన్స్ చూపించి అదే రోజు రాత్రి బయలుదేరి 12వతేది తెల్లవారుజామున మదనపల్లెకు చేరుతుందన్నారు. ఇందుకుగానూ చార్జీ రూ.2250లు నిర్ణయించడమైనదన్నారు. ప్రయాణీకులు టికెట్లు బుక్ చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి

**17 మందికి గాయాలు**



మదనపల్లెక్రైం, జూన్ 4 ప్రభాతవార్త :

వేర్వేరు రోడ్డు ప్రమా దాల్లో ఒకరు మృతి చెంద గా, 17 మంది గాయపడిన సంఘటన ఆదివారం జరి గింది. మదనపల్లె – తిరుప తి రోడ్డులో జరిగిన ప్రమా దంలో సిటిఎం పంచాయితీ ఆర్‌సి వడ్డిపల్లికి చెందిన రెడ్డమ్మ (65) మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె రూరల్ మండలం సిటిఎం పంచా యితీ ఆర్‌సి వడ్డిపల్లెకు చెందిన లేట్ పట్టాభి భార్య రెడ్డెమ్మ, అమె సమీప బంధువు చిన్నరెడ్డెమ్మ (40), సిటిఎం నేతాజి కాలనీకి చెందిన జయమ్మ (70), అపర్ణ (38), నవనీత్ (12), అంగళ్లుకు చెందిన పుష్పావతి (28), అమె కుమార్తె వసుధ (10)లు, మదనపల్లె పట్టణంలోని చంద్ర కాలనీకి చెందిన కరీముల్లా ఆటోలో సిటిఎం నుంచి మదనపల్లెకు వస్తుండగా, కొత్తవారిపల్లి పంచాయితీ దుబ్బిగానిపల్లి క్రాస్ వద్ద వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రెడ్డెమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన వారికి గాయాలైయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న తాలుకా పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెడ్డెమ్మ మృతదేహంను శవప రీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. అలాగే మదనపల్లె రూరల్ మండలం మాలేపాడు పంచాయితీ బొగ్గిటివారిపల్లికఇ చెందిన చెక్కభజన బృందం 11మంది ఆటోలో మాలేపాడులో జరిగే చెన్నకేశవ స్వామి జాతరకు వెళ్లుతుండగా ప్రమాదం వశాత్తూ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో వున్న 11 మందికి స్వల్పగాయాలైయ్యాయి. గాయపడిన వారు జిల్లా ఆస్పత్రిలో ప్రథమ చికిత్సలు చేయించుకుని ఇళ్లకు వెళ్లారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయండి

**ఎంపికి నాయకులు వినతి**

మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :



కురబలకోటలో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డికి నాయకులు విన్నవించారు. అంబేద్కర్ సేన నాయకులు రమణ, రెడ్డప్ప, ఎంపిపి దస్తగిరి ఆధ్వర్యంలో ఎంపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరారు.

## పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి



వేంపల్లె, జూన్ 4, ప్రభాతవార్త :

వేంపల్లె పోలీసుస్టేషన్‌కు పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. పులివెందుల డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారి వేంపల్లెకు వచ్చి కేసులకు సంబంధించిన రికార్డులు చూశారు. అలాగే పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా, పచ్చదనంతో నింపాలిన తెలిపారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల రక్షణే పోలీసుల ఏకైక కర్తవ్యమన్నారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. లేనిపక్షంలో జరిమానాతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ జాతర

దువ్వూరు, జూన్ 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సంజీవరెడ్డి గ్రామంలో వైభవంగా పెద్దమ్మ, గంగమ్మ జాతర నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ, గంగమ్మలకు మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామం అంతా బంధువులతో కిటకిటలాడింది. రాజకీయ నాయకులు, అధికారులు సంజీవరెడ్డిపల్లె గ్రామంలో జరిగిన జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ దేవతల కృపతోనే గ్రామ సీమలు సుభిక్షం

టిడిపి సీనియర్ నేత జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త



గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే గ్రామదేవతల కృపా కటాక్షాలు అవసరమని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు అన్నారు. ఆదివారం మండలంలోని ఊటుకూరులో జరిగిన అంకాల పరమేశ్వరి జాతరలో పాల్గొన్నారు. అంకాలమ్మకు మొక్కులు చెల్లించి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధిగా పల్లెల్లో జాతర నిర్వహణ వెనుక గ్రామదేవతల ఆశీస్సుల కోసమేనన్నారు. ఆయా గ్రామాల్లో వెలసిన గ్రామదేవతలు ఆశీస్సులు ఉంటే పల్లె సీమలు సస్యశ్యామలమవుతాయన్నారు. అంతకుముందు జాతరకు వచ్చిన జగన్‌మోహన్‌రాజు రాజంపేట మండల తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు రాయపురాజు సతీష్‌రాజు, విష్ణువర్ధన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ మోటారుబైకు ర్యాలీలో పాల్గొన్నారు. జాతరకు వచ్చిన జగన్‌మోహన్‌రాజుకు స్థానిక నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్.పెంచల్‌రాజు, భాస్కర్‌రెడ్డి, సాంబారు లక్ష్మీనారాయణ, వేల్పుల బాల, మలిశెట్టి కిరణ్, ఉప్పలపాటి సుబ్రమణ్యంరాజు, శ్రీనివాసరాజు, శివప్రసాద్‌రాజు, సాయివర్మ, కరుణాకర్‌రాజు, విజయ్‌కుమార్‌నాయుడు, కొమ్మి సాంబశివయ్యనాయుడు, వెంకటేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానం కొరకే గ్రంథాలయాలు

దువ్వూరు, జూన్ 4, ప్రభాతవార్త:



పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సుమారు 26 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులతో స్పోకన్ ఇంగ్లీష్, చదివించడం, రాయించడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. అలాగే డ్రాయింగ్, వాలీబాల్ పోటీలు జరిపారు. 7వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆగేది కాదు యువగళం

– టీడీపీ మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



కడప వైద్య విభాగం, జూన్ 4, ప్రభాతవార్త:

వైకాపా నేతలు చిల్లర రాజకీయాలతో ఆపాలన్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర ఆగదని తెదేపా మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి హెచ్చరించారు. నారా లోకేష్ పాదయాత్ర కడపలో కొనసాగేందుకు అనుమతుల కోసం ఎస్పీ బంగ్లాలో ఆదివారం ఎస్పీని టీడీపీ నేతలు కలిశారు. ఈ సందర్భంగా హోటల్ హరిత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జనవరి 27న చిత్తూరులో ప్రారంభమైన నారా లోకేష్ పాదయాత్ర అనంత, కర్నూలులలో దిగ్విజయంగా కొనసాగిందన్నారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రొద్దుటూరులో రెచ్చగొట్టే విధంగా ప్లెక్సీలు వేయించి లోకేష్‌పై కోడిగుడ్లు విసిరారన్నారు. పాదయాత్రకే ఏదో ఒక రకంగా అంతరాయం కలిగించాలన్నదే వారి లక్ష్యమని వైకాపా నేతల తీరుపై పరోక్షంగా మండిపడ్డారు. పాదయాత్ర కొనసాగేలా చట్టపరంగా అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కడప నియోజకవర్గం అమీర్‌బాబు, ప్రొద్దుటూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

– వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్య విభాగం, జూన్ 4, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కడప నగరంలోనికి విచ్చేస్తున్న సందర్భంగా యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం 7 గంటలకు ఇర్కాన్ సర్కిల్, వినాయకనగర్ మీదుగా బిల్టప్ సర్కిల్ వరకు జరుగుతుందన్నారు. అనంతరం పుత్తా ఎస్టేట్‌లో విడిది ఏర్పాటు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు బిల్టప్ సర్కిల్ నుంచి మోచంపేట, రామకృష్ణ కాలేజీ, రెండో గాంధీ బబొమ్మ, చెన్నూరు బస్టాండు, వన్‌టౌన్ సర్కిల్, గోకుల్ లాడ్జీ, కృష్ణా సర్కిల్, అన్నమయ్య, నమస్తే బోర్డు, శంకరాపురం, అప్సరా, చిన్నచౌకు, టయోటా షోరూం మీదుగా న్యూ బైపాస్‌లోని లారీ అసోసియేషన్ దగ్గర విడిది. 8వ తేదీ న్యూ బైపాస్ నుంచి తిలక్ నగర్, బ్రహ్మయ్య పెట్రోలు బంకు, బీడీ కాలనీ మీదుగా సిద్దవటంలోకి ప్రవేశం.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



నందలూరు, జూన్ 4 ప్రభాతవార్త

నందలూరు మండలంలో ఉన్నటువంటి 10 ప్రభుత్వ పాఠశాలల్లో 2023 సంవత్సరానికి గాను పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై ఆయా పాఠశాలల్లో ప్రథమశ్రేణి మార్కులు పొందిన విద్యార్థులను సత్కరించారు. భవిష్యత్‌లో మరింత మంది విద్యార్థులు చదువులో ముందుకు రావటానికి ప్రేరణగా ఉండాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ రీజనల్ కోఆర్డినేటర్ మన్నెం రామ్మోహన్ నేతృత్వంలో చీఫ్ కన్సల్టెంట్ సౌత్ సెంట్రల్ రైల్వే డాక్టర్ జయభాస్కర్‌రావు అధ్యక్షతన వారి సమావేశం మందిరం నందు ముఖ్యఅతిథిగా ఐపిఎస్ అధికారి బి.ధీరజ్‌కుమార్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వి.సాయికీర్తన పాటూరు జడ్‌పి హైస్కూల్, ఎన్.సంధ్య నందలూరు జడ్‌పి హైస్కూల్, నజియా నందలూరు ఉర్దూ స్కూల్, ఎ.ఉమామహేశ్వరి నల్లతిమ్మాయపల్లె స్కూల్, వై.లక్ష్మీరమణ లేబాక స్కూల్, ఎన్.నందు టంగుటూరు, యు.అంజలి పొత్తపి, ఆర్.త్రివేణి ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ ఆడపూరు, ఎన్.బిందు, నందలూరు బి.కృష్ణలీలావతి బిసి రెసిడెన్షియల్ స్కూల్, నాగిరెడ్డిపల్లె జడ్‌పి హైస్కూల్ బి.లోకేశ్వర్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలతో పాటు యండమూరి వీరేంద్రనాథ్ రచించిన ‘విజయ రహస్య’ పుస్తకాలు విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయభాస్కర్‌రావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మా లయన్స్‌క్లబ్ ద్వారా చేయడానికి కారణం ముమ్ముందు విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుర్రా మణియాదవ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, శ్యామనబోయిన గురుప్రసాద్, మోడపోతుల రాము, కొత్తపల్లి రాజాచారి, గాడి సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేంపల్లె గ్రామ పంచాయతీ అక్రమాలపై విచారణ చేపట్టాలి

వేంపల్లె, జూన్ 4, ప్రభాతవార్త :



సీఎం సొంత నియోజకవర్గమైన పులివెందుల పరిధిలోని వేంపల్లె గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఈవోగా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పాలకమండలి సమావేశం నిర్వహించకపోవడం దారుణమన్నారు. పంచాయతీ కార్యాలయంలోని బిల్ కలెక్టరును పక్కన పెట్టి తాత్కాలిక సిబ్బందితో పన్నులు వసూలు చేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు. వేంపల్లెలో రోడ్ల విస్తరణ జరుగుతున్నదనే నెపంతో ప్రధాన రోడ్లపై ఏనాడూ దుమ్ముపడడానికి బ్రష్ కూడా కొట్టించలేదని అన్నారు. ఇంటి పన్నులో పేరు మార్చాలని వస్తే నామమాత్ర రుసుము తీసుకుని పేరు మార్చకుండా వేలకు వేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అయినా పేరు మారుస్తారా అంటే అదీ లేదన్నారు. ప్లాన్ అప్రూవల్ చేయాలంటే ఎంత డబ్బు కట్టమంటే అంత చెల్లిస్తేనే అని, లేకపోతే పని జరగదన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు పెంచడం మానేసి తమకు ఇష్టం వచ్చిన వారిని కార్యాలయంలో పెట్టుకుని జీతాలు ఇవ్వడం కరెక్టేనా అని ఆయన ప్రశ్నించారు. కావున జిల్లా పంచాయతీ అధికారులు వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలోని సమస్యలు, అక్రమాలపై దృష్టి సారించాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుష్మా, మహేశ్వఇ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాలకు హాల్ టికెట్లు విడుదల

చిన్నమండెం, జూన్04 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు హాల్ టికెట్లు విడుదల చేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, స్కూల్ జాయింట్ డైరెక్టర్ ఎం.వి. కృష్ణారెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థలకు ఈనెల 11న ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలియజేశారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్



వేంపల్లె, జూన్ 4, ప్రభాతవార్త :

పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ రాజా శిష్య బృందంచే జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేముల మండల వైకాపా కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ ఎల్.సునీతరెడ్డి, నృత్య శిక్షకుడు రాజా, పరిపాలనాధికారి సుధాకర్, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 30 మంది కంటి రోగులకు ఆపరేషన్లు




రాయచోటి టౌన్, జూన్ 04ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామంలో లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 36 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, యర్రావారిపాలెం, కె.వి. పల్లి, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, కదిరి, పులివెందుల, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి అర్హులైన 36 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 54 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. అలాగే ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారికి సహాయంగా వచ్చిన వారికి కూడా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మెన్ వై.వి.ఆర్.స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ లయన్ చెన్నూరు అన్వర్‌బాషా, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, మహా లక్ష్మీ, భార్గవి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభమైన కుంబాభిషేకం

బద్వేలు రూరల్, జూన్ 04 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అనంతరాజపురం (లక్ష్మీపాలెం) లో వెలసి వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంప్రోక్షణ, మహా అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం 4-15 గంటల నుండి గో పూజ, యాగశాల ప్రవేశం, భగవత్ విశ్వక్సేన ఆరాధన, భగవత్ వాసుదేవ పుణ్యాహవాచనము, రక్షాబంధనము, గంగపూజ, మృత్యుంగ్రహణము, అంకురార్పణ, దీపపూజ, వాస్తుపూజ, అగ్ని ప్రతిష్ఠ, లఘుపూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది.

## ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యం

– ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ గురుమోహన్



బద్వేలు అర్బన్, జూన్ 04 ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వంలోనే పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, జడ్పీటీసి వంకెల పోలిరెడ్డి, బిజివేముల రామసుబ్బారెడ్డితో పాటు పలువురు అన్నారు. ఆదివారం బద్వేలు ప్రాంతంలో జరిగిన పలు గృహ ప్రవేశాలతో పాటు పలు కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. తెలుగు గంగ కాలనీలోని బిజివేముల అంకిరెడ్డి వారి నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, బిజివేముల రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ నరసింహ యాదవ్, అనిల్ కుమార్ రాజు, బిజ్జం రమణ, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, భూమిరెడ్డి ఓబుల్‌రెడ్డితో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు హాజరయ్యారు. వారికి బిజివేముల అంకిరెడ్డి సాదరంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో వారు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి ఆలయ అభివృద్ధి కోసం రూ.20,116 విరాళం

లక్కిరెడ్డిపల్లె, జూన్ 4, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవతా దేవస్థానం అభివృద్ధి కోసం ప్రొద్దుటూరుకు చెందిన దాత పసుపుల శశికుమార్ రూ.20,116 విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారి సి.రవీంద్ర రాజుకు నగదు రూపంలో అందజేశారు. ఈవో రవీంద్రరాజు దాత శశికుమార్‌కు రసీదును అందజేసి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఈవో రవీంద్రరాజు మాట్లాడుతూ ఇలాగే ఎల్లప్పుడు దాతలు మరింత సహకరించాలని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

– సీఐ వెంకటేశ్వర్లు

బద్వేలు అర్బన్, జూన్ 04 ప్రభాతవార్త :



వాహనాలు నడిపేటపుడు వాహనదారులు నిర్లక్ష్యం వహించి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని, మొబైల్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అతి వేగంగా వాహనాలు నడపడం ద్వారా కూడా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాల రద్దీ కూడా ఎక్కువగా పెరిగిందని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపకుండా నిర్దేశించిన ప్రాంతంలోనే వాహనాలు నిలపాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరం అని, వాహనదారు వాహనాలు నడిపేటపుడు హెల్మెట , సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, వాహనాలు నడిపేటపుడు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వేగాన్ని తగ్గించి నిదానంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు నిబంధనలను అనుసరించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన యెడల చట్ట పరమైన చర్యలు చేపట్టడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. అలాగే మట్కా, జూదం, బెట్టింగ్‌లు లాంటి అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి వాటికి పాల్పడి కుటుంబానికి దూరం కాకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని వారు సూచించారు.

## ఒడిశా రైలు ప్రమాదం బాధాకరం

– వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యారెడ్డి

బద్వేలు అర్బన్, జూన్ 04 ప్రభాతవార్త :



ఒడిశా రైలు ప్రమాదంలో 300 మంది పైగా మృతిచెందడం బాధాకరమైన సంఘటన అని వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి అన్నారు. ఆదివారం వార్త విలేకరితో వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన దురదృష్టకరం అన్నారు. ఈ ఘటనలో ఏపీకి చెందిన వారిని వారి ప్రాంతాలకు చేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వెంటనే స్పందించి ప్రత్యేక 108 వాహనాలను, వైద్య సిబ్బందిని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఏపీకి చెందిన ప్రయాణికులను వెంటనే గుర్తించి క్షతగాత్రులకు వైద్య సేవలందించడంతో పాటు, వారి స్వగృహాలకు చేర్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. రైలు ప్రమాద బాధితులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలాగే ఒడిశా రైలు ప్రమాద దుర్ఘటనలో రాష్ట్రానికి చెందిన ప్రతి ప్రయాణికునికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇప్పటి వరకూ భారత దేశ రైల్వే చరిత్రలో అతి పెద్ద దుర్ఘటన అని, ఒకే చోట మూడు రైళ్లు ఢీకొన్న విషాధ సంఘటన అందరినీ ఎంతగానో కలిచివేసిందన్నారు. రైలు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలి

– అనంతపురం గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, జూన్ 4, ప్రభాతవార్త:



ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండేలా చూడాలి తల్లి అంటూ మండలంలోని అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, ఈవో రవీంద్రరాజులు అమ్మవారి దర్శనాన్ని కల్పించి పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆయనను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, వైసీపీ నాయకులు చిన్న వెంకటరమణ, వెంకటరామిరెడ్డి, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

– వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి



గాలివీడు, జూన్ 04ప్రభాతవార్త:

నిరుపేదల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాయచోటి పట్టణంలోని భారత్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ వైద్యం ఖరీదైన తరుణంలో సేవాదృక్పథంతో గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ వైద్య వృత్తిని చేపట్టడం చాలా అరుదుగా వచ్చే అవకావమని అలాంటిది నిరుపేదలకు వైద్యం అందించే సమయంలో వారి ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా మానవీయ కోణంలో వైద్య సేవలు అందించడం వైద్యులుగా తమ కనీస బాధ్యత అన్నారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నులివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి, మైనార్టీ యువనాయకులు నిజాముద్దీన్, కన్వీనర్ సుబ్బారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అవధూత నారాయణస్వామి వార్షికోత్సవం

రామాపురం, జూన్ 04ప్రభాతవార్త:



మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో వెలసిన శ్రీ అవధూర నారాయణస్వామి 74వ వారికోత్సవ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, పూర్ణ హారతి పూజలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన వేద పండితులచే అభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవునికి పూజలు చేశారు. రాత్రి శ్రీసత్యసాయి జిల్లా కదిరికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ ్వర కళానాట్యమండలి ఆధ్వర్యంలో సాసవల చిన్నమ్మ కథ నాట్య రూపంలో ప్రదర్శించబడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో కాకుండా పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దేవునికి పూజలు నిర్వహించారు.

## వైకాపా పాలనలో నత్తనడకన ఇళ్ల నిర్మాణం



వేంపల్లె, జూన్ 4, ప్రభాతవార్త :

వైకాపా పాలనలో పేదలకు పంపిణీ చేసే గృహ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీ పైభాగంలో ఉన్న జగనన్న కాలనీని కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ సొంత నియోజకవర్గంలోనే ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుండడం దురదృష్టకరం అన్నారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో 18186 ఇళ్లు మంజూరు కాగా, 3289 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి ఇస్తోన్న రూ.1.80లక్షలు ఏమాత్రం చాలడం లేదని, ఒక్కొక్క ఇంటికి రూ.5 నుండి రూ.7.50లక్షలు ఖర్చు అవుతోందన్నారు. యూనిట్ విస్తీర్ణాన్ని ఒక సెంటు నుండి మూడు సెంట్లకు పెంచాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మధ్య దళారుల పాత్రను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, అమర్‌నాథరెడ్డి, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి రాఘవయ్య, బాలం సుబ్బరాయుడు, రవి, నామా వినయ్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులవిందుగా శ్రీశ్రీ ఓసూరు ఎల్లమ్మ తిరుణాల

పాల్గొన్న వేలాదిమంది భక్తులు : అలరించిన చెక్కభజన, పందారపు బండ్లు

చిట్వేలి, జూన్ 4 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని మైలపల్లె పంచాయతి గుంజననది తీరాన వెలసిన శ్రీశ్రీ ఓసూరు ఎల్లమ్మ తిరునాల మహోత్సవాలు శుక్రవారం రోజున ప్రారంభమై ఆదివారం రాత్రితో ఘనంగా ముగిశాయి. సంబంధిత 7 గ్రామాల ప్రజలతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయంలోని మూల విగ్రహానికి వివిధ కూరగాయలతో అలంకరణ తిరునాలలో ప్రత్యేకంగా నిలిచింది. నిర్వాహకులు చెక్కభజనలు, పందారపు బండ్లు నిర్వహణ, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను భక్తులు విరివిగా చేపట్టారు. ఆలయ నిర్వాహకులు భక్తులందరికి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ఐ సుభాస్‌చంద్రబోస్ తమ సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, యువత, పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.